తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
ములుగు
మంగళవారం
3 నవంబర్ 2026
పేజీలు - 12

తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగానే పకడ్బందీ చర్యలు

- ప్రతీ బొట్టు సద్వినియోగం కావాలి
- లీకేజ్ లను అరికట్టాలి- స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 2 (జనం సాక్షి) :జిల్లాలో ఎక్కడ కూడా రానున్న రోజుల్లో దాహార్తి సమస్య తలెత్తకుండా ముందస్తుగానే పకడ్బందీ చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు

ఎల్ నీనో ప్రభావ పరిస్థితులను ఎదురుకునేందుకు వివిధ శాఖల అధికారులు చేపట్టాలిసిన చర్యల మీద సోమవారం కలెక్టరెట్ లోని కాన్ఫెరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మున్సిపల్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు ముందుగా ఇరిగేషన్ అధికారులు జిల్లా లో ఉన్న ట్యాంక్ లలో ఉన్న నీటి సామర్థ్య వివరాలను తెలియజేశారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..... ఎల్ నీనో ప్రభావం వల్ల తక్కువ వర్షపాతం నమోదు కావడం, భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉన్నందున..రానున్న రోజుల్లో ప్రతి నివాస ప్రాంతానికి సరిపడేలా రక్షిత మంచినీరు సరఫరా అయ్యే విధంగా అధికారులు ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. అనంతరం ఎంపీడీఓ లను ఉద్దేశిస్తూ కలెక్టర్ మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇళ్ల కు సంబందించి వచ్చిన అప్లికేషన్ లను క్షేత్ర స్థాయి లో త్వరగా వెరిఫికేషన్ పూర్తి అవ్వాలన్నారు వీబీ-జీ రామ్ జీ లో భాగం గా గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన జాబ్ కార్డ్ దారులు అందరికీ విధిగా ఉపాధి కల్పించాలని, కూలీలు ఎక్కువ సంఖ్యలో పనులకు వచ్చేలా ఎంపీడీఓ లు (టర్నోవర్ పెరిగేలా) పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సమావేశం లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ వెంకన్న, స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య ఇరిగేషన్, ఆర్ అండ్ బి, ఎంపీడీఓ లు పాల్గొన్నారు

భవిత కేంద్రాల ద్వారా నాణ్యమైన విద్యతో
భవిష్యత్ పునాదులు వేసుకోవాలి..

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..



వరంగల్ ప్రతినిధి, నవంబర్ 2 (జనంసాక్షి) : ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఆత్మవిశ్వాసంతో ఉన్నత లక్ష్యాలను సాధించేలా భవిత కేంద్రాల ద్వారా నాణ్యమైన విద్య, భవిష్యత్తుకు పునాదులు వేసుకోవడానికి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. దివ్యాంగ విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. సోమవారం వరంగల్‌లోని ఆకుతోట కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి అవగాహన, శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లల అవసరాలను తల్లిదండ్రులు అర్థం చేసుకుని, వారికి అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు చొరవ చూపాలన్నారు. సమ్మిళిత విద్యలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయులు, ఐఈఆర్‌పీలు, ఇతర నిపుణులతో సమన్వయం చేసుకుంటూ పిల్లల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.స్టీఫెన్ హాకింగ్, ఐజాక్ న్యూటన్, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి ప్రముఖులు ఎన్నో సవాళ్లను అధిగమించి ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందారని గుర్తుచేశారు. అంతర్జాతీయ క్రీడా వేదికపై పతకాలు సాధించిన దివ్యాంగ క్రీడాకారిణి దీప్తి జీవాంజిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దివ్యాంగ హక్కుల చట్టం–2016 ప్రకారం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు విద్య, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక జీవనం, ప్రజా సేవల్లో సమాన హక్కులు ఉన్నాయని తెలిపారు. దివ్యాంగుల పట్ల ఉన్న అపోహలు, వివక్షను తొలగించి, సమాజంలోని అన్ని కార్యక్రమాల్లో వారిని భాగస్వాములను చేయాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ సమ్మిళిత విద్య ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సాధారణ విద్యార్థులతో సమానంగా విద్యను అభ్యసించే అవకాశాలు కల్పించవచ్చన్నారు. ప్రశస్త్ యాప్ ద్వారా ప్రతి పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ప్రారంభ దశలోనే గుర్తించి స్క్రీనింగ్ చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల వినికిడి, దృష్టి, శారీరక, మేధో, అభ్యాస, భాషా తదితర అంశాలకు సంబంధించి 21 రకాల వైకల్యాలను ప్రాథమికంగా గుర్తించి, అవసరమైన వారికి తగిన వైద్య, విద్యా సహాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమ సమన్వయకర్త, ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మిగతా 14లో..

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 2 (జనంసాక్షి) : ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్ కు చెందిన లింగంపల్లి లక్ష్మి తాను, తన భర్త వృద్ధులమని, తను దివ్యాంగురాలు అని, తన భర్త కూలీగా పనిచేసి పోషిస్తున్నాడని, రెండు పడక గదుల ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నెపల్లి మండలం లింగాల గ్రామానికి చెందిన శివలి జగదీష్ తాను సమాచార హక్కు చట్టం క్రింద అడిగిన సమాచారాన్ని ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన లక్షెట్టి రాజమల్లు తనకు జి.ఓ. నం.59 క్రింద తన ఇంటి క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని శ్రీశ్రీ నగర్ కు చెందిన జనగామ రాజబాబు తాను జి.ఓ. నం.59 క్రింద దరఖాస్తు చేసుకొని రుసుము కూడా చెల్లించడం జరిగిందని, పట్టా ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన మేకల అక్షయ్ కుమార్ ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్, ఇతర నిధులు సత్వరమే మంజూరు చేసి గ్రామంలోని కాలనీలలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, గ్రామంలో శిథిలావస్థకు చేరిన జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల అభివృద్ధి పనులను తక్షణమే చేపట్టాలని కోరుతూ వేరువేరు దరఖాస్తులు అందజేశారు. మందమర్రి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన జగ్గం బొందయ్య తనకు గ్రామ శివారులో గల భూమిలో కొందరు దౌర్జన్యంగా అక్రమంగా ఇల్లు నిర్మించుకుంటూ విక్రయాలకు పాల్పడుతున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ ప్రతినిధులు 3వ సమావేశాన్ని నిర్వహించి అర్హులైన పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 56 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా
30 పోలీస్ యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్
- ముందస్తు అనుమతి లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం



ఆసిఫాబాద్, నవంబర్ 2 (జనం సాక్షి) : జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల దృష్ట్యా, ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి జిల్లా అంతటా నవంబర్ 2వ తేదీ నుంచి నవంబర్ 30వ తేది వరకు "30 పోలీస్ యాక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉన్నందున జిల్లాలో లిడిఎస్పి/ఎఎస్పీ లేదా ఆపై పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, బహిరంగ సభలు, తదితర ప్రజలు గుమికూడి ఉండేవిధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు.రానున్న పండుగల నేపద్యంలో అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారులి నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి కోలిపే ఎటువంటి ఆయుధాలు కల్గిఉండరాదని తెలిపారు. ప్రజా జనజీవనానికి ఇబ్బంది,చిరాకు కల్గించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమావేశాలు, జన సమూహం అలాంటివి పూర్తిగా నిషేధం అన్నారు. చట్టపరమైన జారీచేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షార్హులు అవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు.30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేని ర్యాలీలు నిర్వహించిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఎంఆర్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఈర్ల జాంభీ నియామకం





వెంకటాపూర్ (రామప్ప), నవంబర్02(జనం సాక్షి):- మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్ - టిఎస్) ములుగు జిల్లా ఉపాధ్యక్షుడిగా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామానికి చెందిన ఈర్ల జాంభీ నియమితులయ్యారు.ఈ మేరకు సోమవారం ఎంఆర్పీఎస్ - టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆదేశాల మేరకు ములుగు జిల్లా అధ్యక్షులు గడ్డం భద్రయ్య మాదిగ ఈ నియామకం చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఈర్ల జాంభీని ఈ పదవికి నియమించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఈర్ల జాంభీ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగకు, జిల్లా అధ్యక్షులు గడ్డం భద్రయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మారపల్లి శీను, జన్ను శ్రీకాంత్, గట్టు సాయికుమార్, పెండ్యాల రామస్వామి, పెండ్యాల సుకుమార్, వీర్ల జాంబి, బల్గూరి మొగిలి, ఏ ప్రసాద్, ఆర్ మల్లయ్య, రమేష్, రాకేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలరాజుకు బాసటగా ఏల సుందర్ వీల్ చైర్ అందజేత



దేవరుప్పుల, నవంబర్ 2 (జనం సాక్షి): దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీరగోని బాలరాజు ప్రమాదవశాత్తు కిందపడి కాలు ఫ్రాక్చర్ కావడంతో చికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న సుందర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ మండల నాయకుడు ఏల సుందర్ ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాలరాజు కోరిక మేరకు వీల్ చైర్ అందజేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఏల సుందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిలుపురం సోమయ్య, నాయకులు ఇంద్రసేన రెడ్డి, తోటకూరి కిష్టయ్య, గొడిశాల మల్లేష్, కారుపోతుల సారంగపాణి, ఉప్పుల సాంబ్రాట్ తదితరులు పాల్గొన్నారు.

మానిగూడ పాఠశాలలో ఉపాధ్యాయుడిని నియమించాలి

ప్రజావాణీ లోఅధికారులకు సర్పంచ్ వినతి పత్రం



జైనూర్ నవంబర్ 2(జనం సాక్షి) మండల పరిధిలోని మానిగూడ ప్రాథమిక/ఉన్నత పాఠశాలలో నెలకొన్న ఉపాధ్యాయుల కొరతను వెంటనే పరిష్కరించి, నూతన ఉపాధ్యాయుడిని నియమించాలని గ్రామ సర్పంచ్ సర్పంచ్ జాదవ్ గణపత్ కోరారు. మండలంలో నిర్వహించిన ప్రజావాణి.కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ సంబంధిత నోడల్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మానిగూడ పాఠశాలలో తగినంత మంది ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థుల విద్యాబోధనపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరం కాకుండా ఉండాలంటే వెంటనే ఖాళీగా ఉన్న పోస్టును భర్తీ చేయాలని లేదా డిప్యుటేషన్‌పై అయినా ఉపాధ్యాయుడిని నియమించాలని విజ్ఞప్తి చేశారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలకు ఉపాధ్యాయుడిని కేటాయించి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కోరారు. వినతి పత్రం స్వీకరించిన అధికారులు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

అడవి తల్లి ఒడిలో ఆనంద తాండవం

ఆదివాసీ ఐక్యతకు ప్రతీక 'దండారి'





జైనూర్ నవంబర్ 2 (జనం సాక్షి)
జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామంలో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్తర తెలంగాణ ఏజెన్సీ ప్రాంతాలైన, కుమురం భీం ఆసిఫాబాద్, జిల్లాల్లోని, గూడేలో సంప్రదాయ శోభను సంతరించుకున్నాయి. ప్రకృతిని దైవంగా భావించే ఆదివాసీలు తరతరాలుగా కొనసాగిస్తున్న అతిపెద్ద సాంస్కృతిక పండుగ 'దండారి'. తుడుం దరువులు, డప్పుల చప్పుళ్లు, గుస్సాడీల అడుగులతో ఏజెన్సీ పల్లెలు ప్రతిధ్వనిస్తున్నాయి.

ఏత్మాసార్ పేన్‌కు ప్రత్యేక పూజలు
ఆశ్వయుజ పౌర్ణమి తర్వాత మంచి రోజు చూసుకుని ఊరి పటేల్ ఇంటి ఎదుట ఈ సంబురాలు మొదలవుతాయి. తమ ఆరాధ్య దైవమైన 'ఏత్మాసార్ పేన్'ను అత్యంత భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. దండారి సమయంలో మాత్రమే వాడే గుమేల, పర్ర, వెట్టె వంటి ప్రత్యేక సంప్రదాయ వాయిద్యాలను భద్రపరిచిన ప్రదేశం నుంచి బయటకు తీసి, ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి పూజలు నిర్వహిస్తారు. అనంతరం ఈ వాయిద్యాల మోతతో గూడెం మొత్తం పండుగ సందడి మొదలవుతుంది.

కఠిన దీక్ష.. పరమశివుని ప్రతిరూపమైన గుస్సాడీలు
ఈ ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణ 'గుస్సాడీ' నృత్యాలు. కోరికలు నెరవేరాలని, ఊరు చల్లగా ఉండాలని గూడెం యువకులు వారం నుంచి పది రోజుల పాటు కఠిన దీక్ష చేపడతారు. నేలపైనే నిద్రించడం, వస్త్రాలు మార్చుకోవడం వంటి నియమాలను పాటిస్తారు.

వేషధారణ : వందలాది నెమలి ఈకలతో నైపుణ్యంగా రూపొందించిన భారీ టోపీ (మల్గొడి), ముఖానికి తెల్లటి-నల్లటి గీతలు, ఒంటికి బూడిద, మెడలో రుద్రాక్షలు, నడుముకు-కాళ్లకు ఘల్లుఘల్లుమనే గజ్జెలు, చేతిలో రోకలి లేదా మంత్రదండంతో వీరు కనిపిస్తారు. ఈ వేషంలో ఉన్న గుస్సాడీలను శివుని ప్రతిరూపంగా గ్రామస్తులు భావించి, వారి పాదాలకు నమస్కరిస్తారు.

బంధాలను కలిపే 'దండారి' యాత్ర
దండారి అంటే కేవలం ఆటపాటలే కాదు, గూడేల మధ్య ఐక్యతను చాటే గొప్ప వేదిక. ఒక గ్రామానికి చెందిన దండారి బృందం మరో ఊరికి కాలినడకన అతిథులుగా వెళ్తుంది. అతిథి గూడెం ప్రజలు వారికి పాదాలు కడిగి ఘన స్వాగతం పలుకుతారు. రాత్రంతా కలిసి విందులు ఆరగించి, ఉదయం చప్పోయ్ నృత్యాలు, కోలాటాలు, హాస్య ప్రదర్శనలతో సందడి చేస్తారు.

కోలబోడితో పరిసమాప్తి
దీపావళి అమావాస్య ముగిసిన తర్వాత జరిపే 'కోలబోడి' పూజతో ఈ ఉత్సవాలు ముగుస్తాయి. గ్రామ శివారులోని చెంచి భీమన్న ఆలయం వద్ద పూజలు చేసి, వాయిద్యాలను భద్రపరుస్తారు. అనంతరం గుస్సాడీలు సమీపంలోని వాగులు, చెరువుల్లో స్నానం చేసి తమ దీక్షను విరమిస్తారు. యంత్ర నాగరికత వేగంగా విస్తరిస్తున్న నేటి కాలంలోనూ.. ఆదివాసీలు తమ సంస్కృతిని, మూలాలను కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు అందిస్తున్న తీరు దండారి ఉత్సవాల ద్వారా స్పష్టంగా కనిపిస్తుంది.

కాలేశ్వరానికి, మహారాష్ట్ర సి ఎస్, జిల్లా కలెక్టర్

- పూర్ణకుంభ స్వాగతం ప్రత్యేక పూజ
- సరస్వతి పుష్కర ఘాట్ సందర్శన
- గోదావరి పుష్కరాల పనులు పుష్కరంపై వివరించిన కలెక్టర్ రాహుల్ శర్మ



మహాదేవపూర్, నవంబర్ 2 (జనంసాక్షి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో ప్రసిద్ధిగాంచినటువంటి కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయానికి మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజేష్ అగ్రవాల్ తో పాటు, సరిహద్దు రాష్ట్రానికి అనుకొని ఉన్న గడ్చిరోలి జిల్లా కలెక్టర్ విశాంత్ పాండాతో కలిసి సోమవారం రోజు ముక్తేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగింది. రాష్ట్ర చీఫ్ సెక్రటరీ మరియు జిల్లా కలెక్టర్లకు ఆలయ అర్చకులు దేవాదాయ శాఖ అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం బాలల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమం అనంతరం చీఫ్ సెక్రటరీ రాజేష్ అగ్రవాల్ అలాగే జిల్లా కలెక్టర్ అవిశాంత్ పాండా కు అభిషేక మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు. అలాగే స్వామి వారి విశేష వస్త్రాలను సిఎస్ మరియు కలెక్టర్లకు సత్కరించడం జరిగింది.

సరస్వతి పుష్కర ఘాట్ సందర్శన
స్వామి వారి దర్శన అలాగే ప్రత్యేక పూజ కార్యక్రమం అనంతరం మహారాష్ట్ర చీఫ్ సెక్రటరీ రాజేష్ అగ్రవాల్ జిల్లా కలెక్టర్ ఆ విషయం పాండా తోపాటు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కలిసి త్రివేణి సంగమం సమీపంలోని సరస్వతి పుష్కర ఘాట్ను సందర్శించారు. రాబోయే గోదావరి పుష్కరాలకు దృష్టిలో ఉంచుకొని చేపడుతున్న అభివృద్ధి పనులను, అలాగే భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న ముందస్తు ఏర్పాట్లు అభివృద్ధి పనులను, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చీఫ్ సెక్రటరీ మహారాష్ట్ర తోపాటు గడిచిరోల్లి జిల్లా కలెక్టర్కు వివరించడం జరిగింది, అంతేకాకుండా త్రివేణి సంగమం యొక్క ప్రాముఖ్యత ఇక్కడ నిర్వహించబడే పుష్కరాల ప్రత్యేకతను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వారికి వివరించడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా కలెక్టర్ గడుచురలిలు కాలేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ దేవాలయ శాఖ అధికారులు మహారాష్ట్ర, రెవెన్యూతో పాటు పోలీస్ అధికారులు ఉన్నారు.

లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగా నంద నాయక్



చెన్నారావుపేట, నవంబర్ 2 (జనం సాక్షి): మండలంలోని 16 చింతలతండ గ్రామానికి చెందిన గుగులోతు నంద నాయక్ ను లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగా నియమించారు. లంబాడీల హక్కుల కోసం గత కొన్నేళ్లుగా నంద నాయక్ చేస్తున్న పోరాటాలను గుర్తించిన లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్, వరంగల్ జిల్లా అధ్యక్షులు భూక్య జగన్ నాయక్‌లు లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగా నందనాయక్‌ను ఎనుకున్నట్లుగా ప్రకటించారు. ఈ సందర్భంగా నందనాయక్ మాట్లాడుతూ లంబాడీల హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని, గిరిజనులకు జరిగే అన్యాయాలపై రాజీలేని పోరాటం చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన మండల, జిల్లా, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు జిల్లా అధ్యక్షులు జగన్ నాయక్, బాదావత్ వీరన్న నాయక్ బానోత్ సుక్య నాయక్, జగన్ నాయక్, లక్ష్మణ్, హరిలాల్, రవి నాయక్ పాల్గొన్నారు.

కాళేశ్వరంను దర్శించుకున్న మహారాష్ట్ర చీఫ్ సెక్రటరీ





కాళేశ్వరం , నవంబర్ 2 , (జనం సాక్షి) మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజేష్ అగర్వాల్, గడ్చిరోలి జిల్లా కలెక్టర్ అవిశాంత్ పండా సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని ప్రసిద్ధ శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారికి అర్చకులు, దేవాదాయ శాఖ అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం బాలాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. పూజల అనంతరం అభిషేక మండపంలో అర్చకులు వేదాశీర్వచనం అందించి, స్వామివారి శేషవస్త్రాలతో అతిథులను సత్కరించారు. దర్శనం అనంతరం త్రివేణి సంగమం సమీపంలోని సరస్వతీ పుష్కర ఘాట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న ముందస్తు ఏర్పాట్లు, ఘాట్ల అభివృద్ధి పనుల వివరాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వారికి వివరించారు. అనంతరం పునర్నిర్మాణంలో ఉన్న శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులను మహారాష్ట్ర సీఎస్ రాజేష్ అగర్వాల్, గడ్చిరోలి కలెక్టర్ అవిశాంత్ పండా, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. పనుల పురోగతి, నిర్మాణ నాణ్యత, చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ పునర్నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసుల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు కొమరం భీమ్

ఆదివాసీ ఉద్యోగుల రాష్ట్ర నాయకులు ఐలబోయిన వీరయ్య సంఘం జిల్లా నాయకులు బత్తుల శ్రీనివాస్



గూడూరు,నవంబర్02(జనంసాక్షి): కొమురం భీం ఆశయాలు పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని ఆదివాసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు ఐలబోయిన వీరయ్య, సంఘం జిల్లా నాయకులు బత్తుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం గూడూరు మండల కేంద్రంలో ఆదివాసిల పోరాటయోధుడు,గోండు బొబ్బిలి కొమరం భీమ్ 86వ,వర్ధంతి సందర్భంగా అయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి జల్ జంగల్ జమీన్ ఆదివాసుల హక్కుల సాధన కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసినా మహనీయుడు కొమరం భీమ్ అని కొనియాడారు. ఆయన ఆశయాలు పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని పేర్కొన్నారు.అడవి పై ఆదివాసులకే సర్వహక్కులు ఉండాలని అటవీశాఖ అధికారుల వేధింపులకు జమీందారుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడినటువంటి మహనీయుడు కొమరం భీం అని అన్నారు. ఆదివాసుల అభివృద్ధి విద్య, వైద్యం,ఉపాధి, అవకాశాల కల్పనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొమరం భీం చూపిన మార్గంలో నడుస్తూ ఆయన ఆశలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన ఘన నివాళి అని అన్నారు. 1940 అక్టోబర్ మాసంలో జోడేఘాట్ అడవుల్లో నిజాం బలగాల చేతుల్లో కొమరం భీముడు వీరమరణం పొందారాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఉద్యోగులు పూణేం సమ్మయ్య,దారం స్వామి,ఈసం సురేందర్ రావు,కుంజ సురేందర్, మోకాళ్ళ వెంకన్న,అల్లెం యశోద, ఈక శ్రీలత, మంజుల,లక్ష్మి, అమృత,ఆదివాసి యువకులు చాపల శ్రీపత్, సందీప్,పృథ్వీరాజ్, జగదీశ్వర్,సాయి,అలాగే ఆదివాసి సంఘ నాయకులు పొడుగు రామారావు,ఈసం రామయ్య తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం చెల్లించాలని ఏఐయుకేఎస్ డిమాండ్

డిప్యూటీ తహసిల్దార్‌కు మెమోరాండం



ఖానాపూర్ నవంబర్ 02 (జనం సాక్షి) ఎల్నినో ప్రభావంతో ఎండిపోయిన పంటలకు తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎండిన వరి కర్రలతో రైతులు ధర్నా నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ మంజులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐయుకేఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నందిరామయ్య మాట్లాడారు. జిల్లాను వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించి, కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ఎండిపోయిన వరి పంటకు ఎకరాకు రూ.30 వేలు, పత్తి పంటకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారం చెల్లించాలని అన్నారు. మండలంలోని అడవి సారంగాపూర్ పంచాయతీ పరిధిలోని జిల్లెడి కుంట శివారుతో పాటు పలు గ్రామాల్లో పంటలు పూర్తిగా ఎండిపోయాయని, అధికారులు వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి పంట నష్టాన్ని అంచనా వేయాల డిమాండ్ చేశారు. అలాగే రైతులకు ఉచిత విత్తనాలు, ఎరువులు అందజేయాలని, రుణమాఫీ కల్పిస్తూ వడ్డీ లేని రుణాలు అందించాలని, ధరల నియంత్రణ చేపట్టాలని తదితర డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐయుకేఎస్ మండల నాయకులు జక్కుల రాజన్న, అడ్డగట్ల శంకర్, మచ్చ శ్రీనివాస్, గోనే లచ్చన్న, గోనే నారాయణ, మచ్చ మనోహర్, గెడం చందు, మడవి రాజేశ్వర్ రావ్, సురేష్, సైక్, పాండు, బాపు రావ్, మారుతీ, జైతు, పూసం లక్ష్మణ్, జన భాయ్, గోరె భాయ్, అభి, గంగన్న, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన దివ్యాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి



నిర్మల్ రూరల్నవంబర్ 2(జనం సాక్షి) అర్హులైన దివ్యాంగులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని స్పందన దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇసాక్ అలీ సోమవారం నిర్మల్ జిల్లా ప్రజా ఫిర్యాదు విభాగంలో విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తులు చేస్తున్నామని ఈ నేపథ్యంలో కొంతమందికి అధికారులకు అర్హులుగా ఎంపిక చేశారన్నారు. ఆ ఎంపిక చేసిన దివ్యాంగుల కైనా కనీసం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందులో బామన్ పల్లి సుధాకర్, కొట్ల శివకుమార్ ఉన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల ఎంపికపై ప్రజావాణిలో ఫిర్యాదు



కెరమెరి, నవంబర్ 2(జనంసాక్షి) మండలంలోని పరండోలి గ్రామంలో ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయు ప్రక్రియలో అనర్హులను ఎంపిక చేశారని ఆరోపిస్తూ అదే గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఆడె గుణవంతురావ్ సోమవారం కెరమెరి ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి లో ఎంపీడీవోకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పరండోలి గ్రామానికి చెందిన మహిళకు ఇప్పటికే పక్కా ఇల్లు ఉన్నప్పటికీ,మట్టి ఇంటిలో నివసిస్తున్నట్లు సంబంధిత అధికారులను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం గుడిసెల్లో నివసిస్తున్న ప్రజలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు అర్హులుగా ఎంపిక చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఇల్లు ఉన్న వారిని అర్హులుగా ఎంపిక చేసినట్లు ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. అర్హత లేని వారికి ఇల్లు మంజూరు చేయడంతో అర్హులైన లబ్ధిదారులు నష్టపోతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు పై గ్రామ స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి, ఇల్లు లేని పేదలను గుర్తించి అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, అనర్హుల ఎంపికను రద్దు చేయాలని కోరారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ పోచంపల్లి



చెన్నారావుపేట, నవంబర్ 2 (జనం సాక్షి): మృతురాలి కుటుంబాన్ని ఎమ్మెల్సీ, నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు అందె వెంకట్రాములు తల్లి అందె సుశీల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఆయన సోమవారం మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, దుగ్గొండి మాజీ జెఎస్ ఎంపిపి జైపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చిలపాక అనిత మొగిలి, గ్రామ ఉపసర్పంచ్ మంతుర్తి అన్వేష్, మాజీ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, మాజీ ఎంపీటీసీ చెరుకుపల్లి విజేందర్ రెడ్డి, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్, గ్రామ అధ్యక్షులు కందగట్ల సాంబయ్య, వార్డు సభ్యులు కొల్లూరి మల్లయ్య, వట్టె మధుకర్, కాసాని కుమారస్వామి, ఉడుగుల సాంబయ్య, కోన్ రెడ్డి మహేందర్ రెడ్డి, పవన్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కస్తూర్బా విద్యార్థినిలు

అభినందించిన పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి



చెన్నారావుపేట, నవంబర్ 2 (జనం సాక్షి): క్రీడా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కస్తూర్బా విద్యార్థినిలు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి సోమవారం తెలిపారు. ఎజిఎఫ్ ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలలో ఖోఖో క్రీడల్లో జానకి, అథ్లెటిక్స్ లో అండర్ 1500 మీటర్లలో చరిత ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. అలాగే కబడ్డీలో అంజలి, నందిని, ఇందుమతి, తులసి, ఖోఖో క్రీడల్లో హేమ శ్రీ, మమత, గంగోత్రి అనే విద్యార్థినిలు అత్యుత్తమ ఉత్తమ ప్రతిభ కనబరిచి మెమొంటోలు, మెడల్స్ సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలను వీరి సాధనకు తోడ్పడిన వీటి కమలమ్మను పాఠశాల ఆవరణలో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు, తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డిగూడెంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి సర్పంచ్ వినతి!

గ్రామంలో నెలకొన్న విద్యుత్ అంతరాయాలను తొలగించాలని ఏఈ నర్సింహారెడ్డికి విజ్ఞప్తి



దేవరుప్పుల, నవంబర్ 2 (జనం సాక్షి): జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ చింత రవి దేవరుప్పుల విద్యుత్ శాఖ ఏఈ నర్సింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో విద్యుత్ సరఫరాకు సంబంధించి ఎదురవుతున్న ఇబ్బందులను అధికారికి వివరించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించి గ్రామ ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించాలని ఏఈని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ నర్సయ్య ఉన్నారు.

అన్సన్ పల్లి గ్రామ అభివృద్ధిపై ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం



మల్హర్, నవంబర్ 02(జనంసాక్షి) మండల పరిధిలోని అన్సన్ పల్లి గ్రామంలో అసంపూర్తిగా పూర్తి స్థాయి డ్రైనేజి లేక సుమారు 40 సంవత్సరాలనుంచి ప్రజలు వర్షాకాలంలో అనేక రకాల వ్యాధుల బారిన పడి ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. అందుకోసం పూర్తి స్థాయి డ్రైనేజి నిర్మించాలని,పేద విద్యార్థులు చదువులు పూర్తి చేసుకుని ఉద్యోగ అవకాశాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లి కోచింగ్ తీసుకోవడం ఇబ్బందిగా మారింది. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవడానికి గ్రంధాలయం, శారీరక దృఢత్వం కోసం యువకులకు వ్యాయామ ఆట స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు.వాటికోసం ఆటస్థలం, గ్రంధాలయం ఏర్పాటు చేయాలని,అలాగే నిరుపేద ప్రజలు ఏవైనా శుభాకార్యాలు చేసుకొనుటకు ఇబ్బందులు పడుతున్నారు.కమ్యూనిటి నిర్మించి ఇవ్వాలి. మహనీయాలు, సంఘ సంస్కర్తలు,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్,జ్యోతి రావు పూలే,సావిత్రి బాయి పూలే,ఛత్రపతి శివాజీ, తెలంగాణ సాయుధ పోరాట యోధులు చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, బంజారా ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్‌లను స్మరించుటకొరకు వారి విగ్రహాలను ఏర్పాటు చేయుటకు స్థలం కేటాయించి అనుమతులు ఇప్పించగలరని మాజీ సైనికుడు,బి ఆర్ ఎస్ నాయకుడు బానోత్ రాజ్ కుమార్ సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు ప్రజావాణిలో కలిసి వినతిపత్రం అందించారు.

అశోక్ కుటుంబాన్ని పరామర్శించిన రామస్వామి నాయక్



చెన్నారావుపేట, నవంబర్ 2 (జనం సాక్షి): ఉప్పరపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చింతకింది అశోక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులను ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్ సోమవారం పరామర్శించారు. అలాగే మృతుడి చిత్రపటం వద్ద పూలు చల్లి నివాళులర్పించారు. అలాగే మృతుడి కుమారులు చింతకింది వంశీకృష్ణ, శివకృష్ణ లకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఆయన వెంట రైస్ మిల్లర్స్ వ్యాపారవేత్త తక్కల్లపల్లి యుగంధర్ రావు, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ లోకానికి ఈదునూరి రవీందర్ రెడ్డి సేవలు మరపురానివి: ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి



నర్సంపేట, నవంబర్ 2 (జనం సాక్షి) ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, విద్యారంగ అభివృద్ధికి పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్ రెడ్డి. అందించిన తోడ్పాటు ఎంతో అభినందనీయమని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి. అన్నారు. చెన్నారావుపేట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా సుదీర్ఘ సేవలు అందించి పదవీ విరమణ పొందిన రవీందర్ రెడ్డి ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఆదివారం నర్సంపేటలో వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగించారు. రవీందర్ రెడ్డి కేవలం ఉపాధ్యాయులకే పరిమితం కాకుండా, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలోనూ ఎల్లవేళలా ముందుంటారని కొనియాడారు. పీఆర్టీయూ సంఘాన్ని మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయుల కష్టసుఖాల్లో తోడుగా నిలిచిన ఆయన సేవలు ఆదర్శప్రాయమని, పదవీ విరమణ అనేది ఉద్యోగానికే తప్ప ప్రజాసేవకు కాదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి దంపతులను శాలువ కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిరెడ్డి మహేందర్, మండల అధ్యక్ష కార్యదర్శులు సురేందర్, వెంకన్నతో పాటు పలువురు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చింతగూడ జెడ్పీ పాఠశాల నూతన భవనానికి నిధులు మంజూరు చేయండి

ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన వార్డు సభ్యుడు మేకల అక్షయ్ కుమార్



జన్నారం, నవంబర్ 2 (జనంసాక్షి): మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతగూడ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల భవన పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారిందని, విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నూతన భవన నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని చింతగూడ గ్రామ పంచాయతీ 2వ వార్డు సభ్యుడు, రాష్ట్ర విద్యార్థి సంఘం నాయకుడు మేకల అక్షయ్ కుమార్ కోరారు. సోమవారం మంచిర్యాల కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి కుమార్ దీపక్ ను నేరుగా కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేకల అక్షయ్ కుమార్ మాట్లాడుతూ... చింతగూడ ప్రభుత్వ పాఠశాల భవనం శిథిల స్థితికి చేరుకుందని, తరగతి గదుల పెచ్చులు ఊడుతుండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర భయాందోళనల మధ్య గడపాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారులు మరియు జిల్లా పరిపాలన యంత్రాంగం వెంటనే స్పందించి నూతన భవన నిర్మాణానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పాఠశాల భవనంతో పాటు విద్యార్థులకు ఆధునిక విద్యా వసతులు కల్పించేలా అటల్ టింకరింగ్ ల్యాబ్, ఇతర ప్రయోగశాలలు, డిజిటల్ లైబ్రరీ, డిజిటల్ క్లాస్ రూమ్స్ మరియు క్రీడా ప్రాంగణం అభివృద్ధికి పరిపాలనాపరమైన అనుమతులు ఇచ్చి, ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు ఆయన తెలిపారు.

రామన్న నాయక్‌పై హత్యాయత్నం చేసిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేయాలి

ఎల్ హెచ్ పీఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ రౌడీలను గుండాలను ప్రోత్సహించే వారిని కఠినంగా శిక్షించాలి

ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్



గూడూరు,నవంబర్02(జనంసాక్షి): తెలంగాణ ఉద్యమకారుడు బానోత్ రామన్న నాయక్‌పై హత్యాయత్నానికి పాల్పడిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ భీమా నాయక్ డిమాండ్ చేశారు.సోమవారం గూడూరు మండల కేంద్రంలో ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా భీమా నాయక్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుడు, రామన్న నాయక్‌పై హత్యాయత్నం జరిగి ఇన్ని రోజులు గడుస్తున్నా నిందితులను పోలీసులు ఎందుకు అరెస్ట్ చేయడం లేదని అయన ప్రశ్నించారు. ఒక జర్నలిస్ట్‌పై, తెలంగాణ ఉద్యమకారుడిపై హత్యాయత్నం జరిగితేనే పోలీసులు స్పందించకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులను తక్షణమే గుర్తించి అరెస్ట్ చేయాలని, బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలను భయభ్రాంతులకు గురిచేసే దాడులను సహించేది లేదని స్పష్టం చేశారు. పోలీసులు వెంటనే స్పందించి నిందితులను అరెస్ట్ చేయకపోతే ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని గుగులోతు భీమా నాయక్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు చందులాల్ నాయక్, పార్లమెంట్ ఇంచార్జ్ రాందాస్ నాయక్,ఎన్టివి ఎస్ జిల్లా అధ్యక్షులు వీరేష్ నాయక్,డివిఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు దేవేందర్, చందా, ఈశ్వర్, మల్లు, చంగ్లాల్, శీను నాయక్, శివవర్మ నాయక్,రాము, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం

ప్రిన్సిపాల్ చిట్ట జ్యోతి



చెన్నారావుపేట, నవంబర్ 2 (జనం సాక్షి): మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ చిట్ట జ్యోతి అధ్యక్షతన 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సోమవారం ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. 10వ తరగతి క్లాస్ టీచర్లు నల్లతీగల యాకయ్య, మాటూరి సూరిబాబుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల విద్యాభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలపై పలు కీలక అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చిట్ట జ్యోతి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు 10వ తరగతి అత్యంత కీలకమని ఇటీవలే పూర్తయిన ఎస్ ఏ -1 (సమ్మేటివ్ అసెస్‌మెంట్-1) పరీక్షల మార్కులను విశ్లేషించి, ప్రతి విద్యార్థి స్థాయిని అంచనా వేయడం జరిగిందన్నారు. రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని నవంబర్ 2వ తేదీ నుండి ప్రతిరోజూ ఉదయం ఒక గంట, సాయంత్రం ఒక గంట చొప్పున ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ ప్రత్యేక తరగతులకు తప్పనిసరిగా హాజరయ్యేలా చూస్తూ, పాఠశాలకు పూర్తి సహకారం అందించాలని కోరారు.అంతేకాకుండా విద్యార్థుల క్రమశిక్షణ ఇంటి వద్ద వారు చదివే వాతావరణంపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని పిల్లల దృష్టి మరలకుండా సెల్ ఫోన్లు, టీవీలకు దూరంగా ఉంచడం చాలా అవసరమన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణతతో పాటు, అత్యధిక శాతం విద్యార్థులు 10/10 జీపీఏ మార్కులు సాధించి మన పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.10వ తరగతి ఆర్యభట్ట సెక్షన్ క్లాస్ టీచర్ నల్లతీగల యాకయ్య మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నామని వారి సామర్థ్యాలకు అనుగుణంగా బోధనా పద్ధతులు అమలు చేస్తూ, ప్రతిరోజూ వారి పురోగతిని పర్యవేక్షిస్తున్నామని ఉపాధ్యాయులు పాఠశాలలో ఎంత శ్రద్ధ తీసుకుంటున్నారో, విద్యార్థులు ఇంటి వద్ద కూడా క్రమం తప్పకుండా చదివేలా తల్లిదండ్రులు అంతే బాధ్యతగా పర్యవేక్షించాలని సూచించారు. 10వ తరగతి భాస్కరాచార్య సెక్షన్ క్లాస్ టీచర్ మాటూరి సూరిబాబు మాట్లాడుతూ ఎస్ ఏ -1మార్కుల ఆధారంగా ప్రతి విద్యార్థికి ఎక్కడ మెరుగుపడాలో సూచనలు ఇస్తున్నామని రాబోయే పబ్లిక్ పరీక్షల్లో మన పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా ఒక బృందంగా పని చేయాలని అన్నారు. అనంతరం జరిగిన ఇంటరాక్షన్ సెషన్‌లో తల్లిదండ్రుల అభిప్రాయాలను పంచుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ముత్తోజు నాగేంద్ర చారి మాట్లాడుతూ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్న ఉపాధ్యాయుల నిర్ణయం ఎంతో హర్షణీయమని మీ ఈ కృషికి సమయపాలనకు తల్లిదండ్రుల తరఫున మా వంతు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.మరో పేరెంట్ కారు రాజమణి మాట్లాడుతూ పిల్లల చదువు పట్ల ఉపాధ్యాయులు తీసుకుంటున్న శ్రద్ధ, ప్రతి విద్యార్థికి సంబంధించిన ఎస్ ఏ -1మార్కుల లోతైన విశ్లేషణ మాకు ఎంతో సంతృప్తినిచ్చిందని ముఖ్యంగా వెనుకబడిన పిల్లల కోసం మీరు తీసుకుంటున్న ఈ ప్రత్యేక చర్యలు వారిలో తప్పక మార్పును తీసుకువస్తాయని సంతోషం వ్యక్తం చేశారు.వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా జరిగిన ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశయాల సాధనకు కృషి చేస్తాం

నల్లబెల్లిని కరువు మండలంగా ప్రకటించే వరకు పోరాడుతాం

స్మృతివనం ఏర్పాటుకు సొంత నిధులు కేటాయిస్తా: ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి



నల్లబెల్లి, నవంబర్ 02 (జనంసాక్షి): మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ నర్సంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత తనపై ఉందని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు నల్లబెల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లబెల్లి క్రాస్ వద్ద జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం బైక్ ర్యాలీగా బస్టాండ్ వరకు చేరుకుని పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహ ఏర్పాటుకు పరిశీలించిన స్థలం వద్ద కొబ్బరికాయ కొట్టారు. అనంతరం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోచంపల్లి మాట్లాడుతూ.. పెద్ది సుదర్శన్ రెడ్డితో తనకు 25 ఏళ్ల సుదీర్ఘ అనుబంధం ఉందని, సొంత అన్నదమ్ముల మధ్య ఉండే అనుబంధం కంటే తమ మధ్య ఆత్మీయత ఎక్కువగా ఉండేదని గుర్తుచేసుకున్నారు. ఆయన అనారోగ్యానికి గురైన విషయం తెలిసిన వెంటనే హైదరాబాద్‌కు తరలించి ప్రాణాలు కాపాడేందుకు శాయశక్తులా ప్రయత్నించానని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డికి రాజకీయాలే ఊపిరి అని, నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి, రైతుల సంక్షేమం, సాగునీటి సమస్యల పరిష్కారమే ఆయన ప్రధాన లక్ష్యాలని అన్నారు. కాంట్రాక్టులు, వ్యాపారాల జోలికి వెళ్లకుండా ప్రజాసేవకే అంకితమయ్యారని కొనియాడారు. 2014లో ఓటమి ఎదురైనా ప్రజలను, అభివృద్ధి కార్యక్రమాలను వదలకుండా పౌరసరఫరాల సంస్థ చైర్మన్‌గా పనిచేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. 2018లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మరింత పట్టుదలతో ప్రజలకు సేవలందించారని పేర్కొన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన ఆలోచనలు, ఆశయాలు, ప్రజల కోసం చేసిన అభివృద్ధి పనులు ఎప్పటికీ ప్రజల మనసుల్లో నిలిచిపోతాయన్నారు. ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేరని, ఆయన చూపిన మార్గంలోనే ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి బాధ్యతను కేటీఆర్ తీసుకుంటానని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. కార్యకర్తలకు, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని, వారి సమస్యలను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం రైతులు సాగునీరు, విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లబెల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. రైతులు, ప్రజల హక్కుల కోసం ఎంతవరకైనా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలను చిరస్మరణీయం చేసేలా నల్లబెల్లి మండలంలో ఆయన అంత్యక్రియలు జరిగిన ప్రాంతంలో కుటుంబ సభ్యులతో సంప్రదించి అద్భుతమైన స్మృతివనం ఏర్పాటు చేస్తామని పోచంపల్లి ప్రకటించారు. ఇందుకు ప్రభుత్వ సహకారం కోసం ఎదురుచూడకుండా తన సొంత నిధులతోనే అభివృద్ధి చేస్తానని తెలిపారు. వచ్చే ఏడాది ఆయన వర్ధంతి నాటికి స్మృతివనం ఏర్పాటు చేసేలా కృషి చేస్తానన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి కార్యకర్తలను కుటుంబ సభ్యుల్లా చూసుకునేవారని, అదే విధంగా తాను కూడా ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని పోచంపల్లి తెలిపారు. అర్ధరాత్రి అయినా ఏ గ్రామం నుంచి ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన ఆశయాలను నెరవేర్చడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్ రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మండల ముఖ్య నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్‌సీడీసీ సర్వేను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన రాష్ట్ర పరిశీలకులు



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 2 (జనం సాక్షి) :హనుమకొండ జిల్లాలో నిర్వహిస్తున్న ఎల్‌సీడీసీ సర్వేలో భాగంగా రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ విజయ నిర్మల, అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మదన్ మోహన్రావు తో కలిసి హనుమకొండ పట్టణంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలు బోడ గుట్ట, సోమిడి, లష్కర సింగారము,బస్తీ దావఖాన కాజీపేట దర్గా, వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహిస్తున్న ఇంటింటి కుష్ఠు వ్యాధి గుర్తింపు సర్వేను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.ఈ సందర్భంగా సర్వే నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి, ఇంటింటి సర్వే ఏ విధంగా నిర్వహిస్తున్నారు, అనుమానిత కుష్ఠు వ్యాధి లక్షణాలు ఉన్నవారిని ఎలా గుర్తిస్తున్నారు అనే అంశాలను పరిశీలించారు. సర్వేలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ప్రతి ఇంటిని సందర్శించి, ప్రతి వ్యక్తిని క్షుణ్ణంగా పరీక్షించాలని సూచించారు. అనుమానిత కుష్ఠు వ్యాధి లక్షణాలు ఉన్నవారిని వెంటనే గుర్తించి, వైద్య పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి తగిన చికిత్స అందించాలని తెలిపారు. ఇప్పటి వరకు 1 లక్ష 50 వేల 402 గృహాలను సందర్శించి, 6 లక్షల 5 వేల మందిని పరిశీలించ గా, 12 వందల మందిని అనుమానితులుగా గుర్తించి, 10 మందికి వ్యాధి నిర్ధారణ జరిగినట్లు గా, చికిత్స అందించినట్లుగా తెలిపారు. కుష్ఠు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చని తెలిపారు. ప్రజలు ఆరోగ్య సిబ్బందికి సహకరించి, సర్వేకు పూర్తి వివరాలు అందించాలని కోరారు. సర్వేను నాణ్యతతో, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ సృజన డాక్టర్ వివేక్ వర్ధన్ , డాక్టర్ అనిత,డాక్టర్ రజా హైదర్ , వంగర వైద్యాధికారులు డాక్టర్ రహమాన్, డాక్టర్ రూబీనడి హెచ్ ఈ ఓ సందెల శ్రీనివాస్,డీపీఎంఓలు రవీందర్, ఎల్లయ్య, దేవ్ సింగ్,సువార్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లెప్రసీనోడల అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

రామప్పలో ఇంగ్లాండ్ దేశస్థుల సందడి



వెంకటాపూర్ (రామప్ప), నవంబర్ 02(జనం సాక్షి):- వెంకటాపూర్ మండలం పాలంపేటలో గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని సోమవారం ఇంగ్లాండ్ దేశానికి చెందిన పావెల్, జాక్సన్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు ముందుగా రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, వారికి ఆలయ అర్చకులు అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ స్వామివారి ఆశీర్వచనాలను, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఇండియా టూరిజం గైడ్ నాగ సుబ్రహ్మణ్యం, రామప్ప టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ లు ఆలయ చరిత్ర, కాకతీయుల శిల్పకళా నైపుణ్యం గూర్చి వారికి వివరించారు. తదనంతరం రామప్ప చెరువు వద్దకు చేరుకొని చెరువులో బోషికారి చేస్తూ పక్షుల అందాలను ఆస్వాదిస్తూ సందడి చేశారు.వారి వెంట దేవాదాయ శాఖ ఈవో ఇమ్మడి భాస్కర్, టూరిస్ట్ పోలీసులు అరుణ్, శ్రీకాంత్, బద్రు, పురావస్తు, దేవాదాయ, పర్యాటక శాఖల సిబ్బంది ఉన్నారు.

చిట్యాలలో అంబేద్కర్ యువజన సంఘం గోల్డెన్ జూబ్లీ

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు.. కేక్ కట్ చేసి సంబరాలు



చిట్యాల, నవంబర్02 (జనం సాక్షి): అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఏర్పాటైన అంబేద్కర్ యువజన సంఘం 50వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు జన్నె యుగేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, జాతీయ అవార్డు గ్రహీత పుల్ల మల్లయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేయడంతో పాటు ఉత్సవాల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 1976లో ప్రారంభమైన అంబేద్కర్ యువజన సంఘం ఐదు దశాబ్దాలుగా దళితుల విద్య, ఉద్యోగ, సామాజిక, రాజకీయ హక్కుల కోసం పోరాడుతోందని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, రిజర్వేషన్ల సాధనలో సంఘం కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. ఈ నెల 14న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే గోల్డెన్ జూబ్లీ ముగింపు సభకు దళిత, బహుజనులు, మేధావులు, ఉద్యోగులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దొడ్డి కిష్టయ్య, బుర్ర వెంకటేష్ గౌడ్, అరకొండ రాజయ్య, పుల్ల ప్రతాప్, మంగళపెల్లి శ్రీనివాస్, నిమ్మల భద్రయ్య, నేరెళ్ల ఓదెలు, దొడ్డే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తాడిచెర్ల హనుమాన్ సెంటర్‌లో రోడ్డు ప్రమాదం

యువకుడికి తీవ్ర గాయాలు



మల్హర్, నవంబర్ 02(జనంసాక్షి) మండల కేంద్రమైన తాడిచెర్ల హనుమాన్ సెంటర్‌లో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో తాడిచెర్ల గ్రామానికి చెందిన నూతి శ్రీకాంత్ తీవ్రంగా గాయపడ్డాడు. శ్రీకాంత్ ద్విచక్ర వాహనంపై హనుమాన్ సెంటర్ నుంచి తన ఇంటికి వెళ్తుండగా, మార్గమధ్యలో కుక్కలు అడ్డుగా వచ్చాయి. దీంతో వాహనం అదుపుతప్పి కిందపడటంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉండటంతో సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది అతడిని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

యువజన పార్లమెంట్‌లో ప్రతిభ కనబరిచిన విష్ణేష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 2 (జనం సాక్షి) : హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలకు చెందిన బీఏ విద్యార్థి విష్ణేష్ మై భారత్ -- వరంగల్ ఆధ్వర్యంలో వాగ్దేవి కళాశాలలో అక్టోబర్ 31 న నిర్వహించిన జిల్లా స్థాయి యువజన పార్లమెంట్ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచారు. యువజన పార్లమెంట్‌లో ప్రజాస్వామ్య అంశాలపై తన అవగాహనను ప్రదర్శించి ప్రత్యేక గుర్తింపు పొందారు.ఈ సందర్భంగా సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి విష్ణేష్‌ను అభినందించి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. విద్యార్థులు విద్యతో పాటు సామాజిక, ప్రజాస్వామ్య అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్.ఎం. రెహమాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా. ఎస్. శ్రీదేవి, డా. ఎన్. చందర్, ఎ. శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

మంగపేట నూతన ఎస్సైగా మధుకర్



మంగపేట, నవంబర్ 2 (జనంసాక్షి) మంగపేట నూతన ఎస్సైగా బి.మధుకర్ నియమితులయ్యారు. సాధారణ బదిలీలలో భాగంగా ఎస్సై మధుకర్ మంగపేటకు వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై టీవిఆర్ సూరిని ములుగు స్పెషల్ బ్రాంచ్ ఎస్సైగా, జిల్లాలోని సమ్మక్క సారలమ్మ తాడ్వాయి పోలీస్ స్టేషన్ కార్యాలయంలో రెండవ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న మధుకర్ ను మంగపేట ఎస్సైగా బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మంగపేట ఎస్సైగా బి.మధుకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఆయన మండలంలోని పుణ్యక్షేత్రమైన హేమాచల లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించగ పోలీస్ స్టేషన్ కార్యాలయం సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం: ఎస్పీ సంకీర్త్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్‌లో 13 ఫిర్యాదులు స్వీకరించి, సంబంధిత సీఐలు, ఎస్ఐలకు తక్షణ చర్యలకు ఆదేశించారు. ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలు వినియోగించుకోవాలని, చట్టబద్ధంగా ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని చెప్పారు. ప్రతి సోమవారం ప్రజాదివాస్ ద్వారా సమస్యలను సత్వరం పరిష్కరిస్తున్నామని తెలిపారు.

దశదిన కర్మకు హాజరైన కాంగ్రెస్ నాయకులు



గూడూరు,నవంబర్02(జనంసాక్షి): ఇటీవల గూడూరు మండల కేంద్రానికి చెందిన గాండ్ల శాంతమ్మ మృతి చెందగా సోమవారం దశదిన కర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ చంటి స్వామి. జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి రసూల్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి సునీల్,నాగేల్లి వీరస్వామి,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్ మనోజ్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఈ నెల 4న రామప్ప హుండీల లెక్కింపు



వెంకటాపూర్(రామప్ప), నవంబర్02(జనం సాక్షి):- ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయం హుండీలను ఈ నెల 04వ తేదిన లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఇమ్మడి భాస్కర్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం పాలంపేటలోని రామప్ప దేవాలయ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడారు.బుధవారం ఉదయం 11:00 గంటలకు దేవస్థానం ఆవరణలో హుండీలను లెక్కించనున్నట్లు ఆయన తెలిపారు. అధికారుల, వీడియో కెమెరా పర్యవేక్షణలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు.

గంగారం మండలంలో ఎమ్మెల్సీ ఓటు నమోదుపై అవగాహన



గంగారం, నవంబర్ 2 (జనం సాక్షి) గంగారం మండలంలోని దుబ్బగూడెం, పోనుగొండ్ల, కామారం, కోమట్లగూడెం గ్రామ పంచాయతీల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.గంగారం మండల అధ్యక్షురాలు ముడిగ వీరభద్ర పోతయ్య, ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరిగి గ్రాడ్యుయేట్లకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో ఎమ్మెల్సీ ఓటు ఉన్నవారు కూడా మళ్లీ కొత్తగా ఫామ్-18 ద్వారా నమోదు చేసుకోవాలని, నవంబర్ 6 చివరి తేదీ లోపు అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. డిగ్రీ అర్హత కలిగిన యువత, ఉద్యోగులు, నిరుద్యోగులు తమ ఓటును నమోదు చేసుకోవడం ద్వారా విద్యావంతుల గళాన్ని శాసనమండలిలో వినిపించే అవకాశం కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఈసం రమ సురేష్ సర్పంచులు సంధ్య, స్వరూప మార్కింగ్ ప్రెసిడెంట్ గిరగాని ప్రవీణ్ ప్రధాన కార్యదర్శి జనగం కృష్ణస్వామి, ఉప సర్పంచ్ దీపక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

1/70 చట్టం జోలికొస్తే ఉపేక్షించేది లేదు

- ఆదివాసీ సంఘాల జాక్ హెచ్చరిక సమతా జడ్జిమెంట్‌ని సమర్థించిన ఆదివాసీ సంఘాలు
- ఏజెన్సీలో చొరబాటు దారుల వల్ల ఆదివాసీల ఆస్తిత్వానికి ప్రమాదం ఏర్పడ్డది
- షెడ్యూల్ చట్టాలను అమలు చేయకపోతే ఉద్యమిస్తాం
- కర్రెగుట్టల్లో భూములకు అసలైన యజమానులు ఆదివాసీలే ప్రభుత్వం కాదు
- భూ భారతి పోర్టల్లో కర్రెగుట్టల భూములను ఎక్కించాలి
- పెనుగోలు ఆదివాసీల భూములను ప్రాజెక్ట్ లకు కేటాయిస్తే ఊరుకినేది లేదు



నూగూర్ వెంకటాపురం నవంబర్ 02(జనం సాక్షి):- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐదో షెడ్యూల్ ప్రాంతం పట్ల , ఆదివాసీల పట్ల వివక్షత చూపిస్తున్నాయని అందుకే నేటికీ అభివృద్ధి కి నోచుకోవడం లేదని ఆదివాసీ సంఘాల జాక్ నాయకులు ఆరోపించారు. సోమవారం వెంకటాపురం మండల కేంద్రంలో కొమరం భీమ్ విగ్రహానికి సర్పంచులు, నాయకులు, ప్రజలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొమరం భీమ్ ఆశయాలను సాధిస్తాం అని, జల్ జంగిల్ జమిన్ హమారా అని నినదించారు. కొమరం భీమ్ ఉద్యమ స్ఫూర్తి తో హక్కులు, చట్టాల కోసం పోరాటం చేయాలనీ పిలుపునిచ్చారు. అనంతరం ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి పలు సమస్యలతో కూడిన వినతిపత్రం నాయకులు పూనెం సాయి, కొర్స నర్సింహా మూర్తి, యాసం రాజు, తహసీల్దార్ వేణుగోపాల్ కు అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ 1/59, 1/70 చట్టాలను దశబ్దాలు గా పాలకులు అమలు చేయకుండా వలస గిరిజనేతరులకు పత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. లక్షలాది ఎకరాల భూములు వలస ఆదివాసీలు దోచుకుంటే పాలకులు పట్టించుకోక పోవడం దుర్మార్గం అన్నారు. వలస వచ్చిన గిరిజనేతరులు ఆదివాసీల భూములను దోచుకొని, తమ సంస్కృతి సంప్రదాయాలను నాశనం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజనేతరుల తోపాటు, వారి సంస్కృతి, సంప్రదాయాలు కూడా షెడ్యూల్ ఏరియా కు వచ్చాయని అన్నారు. ఆదివాసీ చట్టాలు ఆదివాసీల వెనకబాటు తనం మాత్రమే కాదు, వారి అలవాట్లు, సంస్కృతి, సంప్రదాయాల ఆధారంగా వచ్చినట్టు తెలిపారు. వందల ఏళ్లుగా ఆదివాసీలు పామునూరు, జెల్లా,డోలి, చెలిమల, తడపల, ముకునూరు గ్రామాల్లో ఉంటే వారికీ ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదు అని నాయకులు అన్నారు. విద్య, వైద్యం అందలేదు అన్నారు. వారసత్వంగా వారికీ వచ్చిన భూములు ప్రభుత్వం కాజేయాలనీ చూస్తోందన్నారు. ఆ గ్రామాలను ఆదివాసీలను సంప్రదించ కుండా , పెసా గ్రామసభలు పెట్టకుండా డిజెక్టెడ్ గ్రామాలుగా ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. కర్రెగుట్టల పైన ఉన్న భూములకు, అడవికి అసలైన యజమానులు ఆదివాసీలే అన్నారు. వాజేడు లో వందల ఎకరాలు అక్రమంగా సంపాదించి అమెరికా లో ఉంటున్న గిరిజనేతరుల భూములు ఎందుకు రద్దు చేయరని రెవిన్యూ అధికారులను ప్రశ్నించారు. పెనుగోలు ఆదివాసీలు గుట్టల మధ్య నివాసం ఉంటుంటే వారికీ ఇప్పటికి రోడ్డు మార్గం లేదని అన్నారు. ఐదో పంచవర్సీక ప్రణాళికలో ఆదివాసీలు ఎక్కడ ఉంటే అక్కడే అభివృద్ధి చేయాలని చెప్పినట్టు తెలిపారు. జపాన్ దేశంలో ఒక అమ్మాయి పాఠశాలకు వెళ్ళడానికి రైలు మార్గం వేశారు అని, వందల ఏళ్లుగా పెనుగోలు ఆదివాసీలు ఎటువంటి రోడ్డు మార్గం లేకుండా అనేక ఇబ్బందులు పడుతున్నట్టు తెలిపారు. లక్షల కోట్లు ఆదివాసీల అభివృద్ధి కి బడ్జెట్ కేటాయిస్తున్న పాలకులు వాటిని ఖర్చు చేయక పోవడం సిగ్గు చేటు అన్నారు. మోడీ కుంట ప్రాజెక్ట్ కోసం అటవీ శాఖకు పెనుగోలు ఆదివాసీల భూములు లాక్కొవాలని చూస్తున్నారని రెవిన్యూ అధికారుల పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. వలస గిరిజనేతరుల అక్రమణలో ఉన్న వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను మోడీకుంట ప్రాజెక్ట్ కు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదివాసీ నాయకులు డిమాండ్ చేశారు. షెడ్యూల్ భూముల పై అధికారం ఆదివాసీలదే అని సుప్రీమ్ కోర్ట్ సమతా జడ్జిమెంట్ లో చెప్పిందన్నారు. 1/70 చట్టానికి రాజ్యాంగ బద్దత ఉన్నట్లు సుప్రీమ్ కోర్ట్ పేర్కొన్నట్టు వివరించారు. సర్పంచ్ లు తాటి సరస్వతి, రమ్య, రాజేశ్వరి, ఇండ్ల శ్రీను, చేరుకుల రాధ, సుశీల, కన్నయ్య, నల్లేబోయిన ఆదిలక్ష్మి, చంద శిరీష ఆదివాసీ నాయకులు పూనెం ప్రతాప్, ఎట్టి విద్యాసాగర్, కుంజ మహేష్, తాటి రాంబాబు, కంతి వెంకట కృష్ణ, మోడెం నాగరాజు, వాసం నాగరాజు, అజయ్, విజయ్, మనోజ్, ఉప సర్పంచ్ లు చేలే సుజాత, రాజేశ్వరి, కంతి శంకర్ వాజేడు వెంకటాపురం మండలాల ప్రజలు పాల్గొన్నారు.

బీఎఫ్ఎస్ఐ ఉచిత శిక్షణను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



మావల నవంబర్ 03(జనం సాక్షి): బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగాల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించే 30 రోజుల ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రుతో కలిసి బీఎఫ్ఎస్ఐ ఉచిత శిక్షణా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏదైనా డిగ్రీ పూర్తి చేసి, 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు కలిగిన అభ్యర్థులు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. నవంబర్ 3 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమవుతుందని, నవంబర్ 7 చివరి తేదీగా నిర్ణయించినట్లు వెల్లడించారు. నవంబర్ 9 నుంచి శిక్షణా బ్యాచ్ ప్రారంభం కానుండగా, నవంబర్ 10న ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వివరించారు. స్థానిక టీటీడీసీ, డీఆర్డీఏ శిక్షణా కేంద్రంలోని టాస్క్ ప్రాంతీయ కేంద్రంలో తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందించడంతో పాటు, సంబంధిత రంగాల్లో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ప్లేస్‌మెంట్ సహాయం కూడా కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు 7989733351 నంబర్‌ను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అంతకుముందు జిల్లా టాస్క్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాకేష్ జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జగదీశ్వర్ రావు, టాస్క్ మేనేజర్ రాకేష్, పట్టణ తహసీల్దార్ శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకురాలు నలంద ప్రియ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గ్రోమోర్ ఫెర్టిలైజర్ షాపును తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి



ఖానాపూర్ రూరల్ 2 అక్టోబర్ (జనం సాక్షి): పట్టణంలోని గ్రోమోర్ ఫెర్టిలైజర్ షాపును సోమవారం మండల వ్యవసాయ అధికారి జగదీశ్వర్ సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపులోని ఎరువుల నిల్వలు, విక్రయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఎరువుల నిల్వలు, రికార్డుల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు.

ఆలకించి పరిష్కారం చూపి

ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి

అధికారులకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశం



మావలనవంబర్ 02(జనం సాక్షి) ప్రజావాణి ద్వారా ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, ఉపాధి హామీ పథకం, భూభారతి తదితర అంశాలకు సంబంధించి కలెక్టరేట్ స్థాయిలో 64, మండల స్థాయిలో 52 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. అందిన ప్రతి ఫిర్యాదుపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని, శాఖల మధ్య సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఇతర శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. తీసుకున్న చర్యలు, పరిష్కార వివరాలను నిర్ణీత గడువులోగా ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఒకే సమస్యపై ప్రజలు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని, సమస్యల మూలాలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. బోరజ్ మండలం మాండగడ గ్రామంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న వంతెన నిర్మాణం, స్థానిక పాఠశాలకు అదనపు షెడ్డు నిర్మాణ పనులు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో పూర్తయ్యాయి. వంతెన నిర్మాణంతో గ్రామస్థుల రాకపోకల కష్టాలు తీరగా, పాఠశాలలో అదనపు షెడ్డు ఏర్పాటు కావడంతో విద్యార్థులకు మౌలిక వసతులు మెరుగుపడ్డాయి. గ్రామ సమస్యలపై సానుకూలంగా స్పందించి, నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయించిన కలెక్టర్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బాధ రవీందర్, ఉప సర్పంచ్ మామిడి వెంకటరెడ్డి, గ్రామ పెద్ద నర్రా విఠల్ తదితరులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని నిర్వహించే జనజాతీయ గౌరవ దివస్ వేడుకలను జిల్లావ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జనజాతీయ గౌరవ దివస్ ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లు, కార్యక్రమాల షెడ్యూల్‌ను ఆయన విడుదల చేశారు. నవంబర్ 1 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించే ఈ వేడుకల్లో భాగంగా గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, స్వాతంత్ర్య పోరాటంలో వారు చేసిన త్యాగాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, ఉపన్యాస, సాంస్కృతిక పోటీలు నిర్వహించాలని విద్యా, గిరిజన సంక్షేమ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జెడ్పీ సీఈవో రవి, డీఆర్డీఏ అధికారి రవీందర్ రాథోడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పొగాకుకు దూరంగా ఉండాలి: కలెక్టర్ పిలుపు





జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): యువత పొగాకు, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండి ఆరోగ్యకర జీవనశైలి అలవర్చుకోవాలని కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. సోమవారం ఐడీఓసీలో 'చూస్ లైఫ్, నో టొబాకో' పోస్టర్‌ను ఆవిష్కరించారు. టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ 4.0లో భాగంగా అక్టోబర్ 28 నుంచి డిసెంబర్ 26 వరకు పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కల్పిస్తామని చెప్పారు. గుట్కా, సిగరెట్ వల్ల క్యాన్సర్, గుండె, ఊపిరితిత్తుల వ్యాధులు వస్తాయని, విద్యాసంస్థలకు 100 మీటర్లలో పొగాకు విక్రయాలపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఎంహెచ్ఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ నియంత్రణలో భూపాలపల్లి సురక్షిత జిల్లాగా గుర్తింపు

హెచ్ఐవీ నియంత్రణలో ప్రగతిని కొనసాగించి జిల్లాను సురక్షిత ప్లస్ స్థాయికి తీసుకెళ్లాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. ఐడీఓసీలో జరిగిన సమ్మాన్ సమారోహ్‌లో ఆయన మాట్లాడుతూ నాకో చేపట్టిన మొబిలైజేషన్ ఎయిడ్స్ సురక్ష కార్యక్రమంలో 95:95:95 లక్ష్యాలు సాధించి భూపాలపల్లి సురక్షిత జిల్లాగా గుర్తింపు పొందిందని, కేంద్ర ఆరోగ్య శాఖ అభినందించిందని తెలిపారు. లక్ష్య సాధనకు కృషి చేసిన డీఎంహెచ్ఓ, సిబ్బందిని, స్వచ్ఛంద సంస్థలను సత్కరించారు. అవగాహన, పరీక్షలు, చికిత్స నిరంతరం అందించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రామప్పలో 11వ రోజు కొనసాగిన వాలంటీర్స్ శిక్షణ శిబిరం



మండలంలోని పాలంపేట గ్రామంలోని రామప్పలో కొనసాగుతున్న వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ శిక్షణ కార్యక్రమం సోమవారం నాటికి 11 వ రోజుకి చేరుకుంది. ఉదయం యోఖ గురువు రాంబాబు ఆధ్వర్యంలో వాలంటీర్స్ కు యోగసానాలు నేర్పించారు. వాలంటీర్లు ట్రైనింగ్ లో కాకతీయ యూనివర్సిటీ జియాలజి విభాగాధిపతి ప్రొఫెసర్ మల్లికార్జున రెడ్డి జియో హెరిటేజ్ ప్రదేశాలు ఏలా ఏర్పడుతాయి, భూకంపాలు సంభవించినపుడు ఏ విధంగా రికార్డ్ చేస్తారనే తథితర విషయాలు వివరించి జియో హెరిటేజ్ ప్రదేశాల ను కాపాడవలసిన అవసరాన్ని తెలిపారు. తర్వాత పద్మశ్రీ అవార్డు గ్రహీత పద్మజా రెడ్డి తమ శిష్య బృందంతో కలిసి కాకతీయుల గజ సైన్యాధ్యక్షుడు జాయపసేనాని రచించిన నృత్య రత్నావళి లోని వివిధ నృత్య రీతులను ప్రదర్శించి, రామప్ప ఆలయంలోని భంగిమలను ప్రదర్శించి వాటి పేర్లను వివరించారు. కాకతీయుల కాలంలిని పేరిణి తాండవం ను పద్మశ్రీ నటరాజ రామకృష్ణ వెలికితీశారని, తాను పన్నెండు సంవత్సరాల పాటు నృత్య రత్నావళి లోని నాట్యలపై పరిశోధన చేసి వెలికితీయడం జరింగిందని అందుకు తనకు పద్మశ్రీ అవార్డు లబించిందని అన్నారు. వాలంటీర్లు గత పదిరోజులుగా వివిధ కాకతీయ వారసత్వ సంస్థను పరిశీలించడం ద్వారా వారు నేర్చుకొన్న అంశాలను ప్రెజేంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమం లో కాకతీయ హెరిటేజ్ వ్యవస్థాపక సభ్యులు ప్రోపెసర్ పాండు రంగారావు, కాకతీయ హెరిటేజ్ సభ్యులు, పోగ్రామ్ కో ఆర్డినేటర్ శ్రీధర్ రావు, కాకతీయ హెరిటేజ్ సభ్యులు శ్రీనివాస్, టూరిజం గైడ్స్ గోరంటల విజయ్ కుమార్, వెంకటేష్, టూరిస్ట్ పోలిసులు అరుణ్, శ్రీకాంత్, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసిన

తాండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డా. పెద్దబోయిన శంకర్



తాండూర్, నవంబర్ 02(జనం సాక్షి) న్యూఢిల్లీలో ఎఐసిసి జాతీయ అధ్యక్షుడు శ్రీ మల్లికార్జున ఖర్గేను తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ పెద్దబోయిన శంకర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ రాజధాని న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధినేత మల్లికార్జున ఖర్గేను కలిసే మహదవకాశాన్ని కల్పించిన బెల్లంపల్లి శాసనసభ్యులు (ఎమ్మెల్యే) శ్రీ గడ్డం వినోద్ వెంకటస్వామి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ, మండల స్థాయి పార్టీ బలోపేతం, పలు అభివృద్ధి విషయాలపై ఈ సందర్భంగా చర్చించినట్లు సమాచారం. జాతీయ నాయకత్వాన్ని కలవడం పట్ల తాండూర్ మండల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

కరువు రైతులకు నష్టపరిహారం ప్రకటించాలి



రామకృష్ణాపూర్, నవంబర్02 (జనంసాక్షి): మంచిర్యాల జిల్లాలో కరువు మండలాల రైతులకు నష్టపరిహారం ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సోమవారం రామకృష్ణాపూర్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరువు మండలాలను ప్రకటించి ప్రభుత్వం చేతులు దులుపుకుంటోందని, రైతులకు ఎలాంటి సహాయం అందించడం లేదని విమర్శించారు. మిగతా మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరారు. రైతులకు నష్టపరిహారం ప్రకటించకుంటే సీపీఐ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. నేడు కరువు మండలాల్లో సీపీఐ జిల్లా సమితి సభ్యులు పర్యటించి రైతుల సమస్యలను తెలుసుకుంటారని తెలిపారు. ఈ నెల 10న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు హాజరవుతారని పేర్కొన్నారు. రైతులు పర్యటనలో పాల్గొని తమ సమస్యలను తెలియజేయాలని కోరారు. ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలమైందని, నిత్యావసర ధరల పెరుగుదలతో సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, రాష్ట్ర సమితి సభ్యుడు ఇప్పకాయల లింగయ్య, మండల కార్యదర్శి వనం సత్యనారాయణ, జిల్లా సమితి సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు విమర్శించే హక్కు లేదు

కాంగ్రెస్ అధికార ప్రతినిధి కొమురం కోటేష్

ఆదిలాబాద్‌కు బీఆర్ఎస్ హయాంలో ఏం చేశారో చెప్పాలి



బజార్హత్నూర్ /ఇచ్చోడ (జనం సాక్షి): ఆదిలాబాద్‌లో జిల్లాలో ఇటీవల నిర్వహించిన రైతు గర్జన సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఖండించారు. ఈ మేరకు ఇచ్చోడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి కొమురం కోటేష్ మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో ఆదిలాబాద్ జిల్లాకు ఏం చేశారో కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు విమర్శలకే పరిమితమవుతున్నారని అన్నారు. కేటీఆర్, కవిత రాజకీయాల కోసం ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిని ప్రస్తావించడం సరికాదని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అభివృద్ధి పనులపై ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు తమ పాలనలో జిల్లాకు చేసిన అభివృద్ధిని వివరించాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ ముస్తఫా, జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ జనరల్ సెక్రెటరీ కొత్తూరి లక్ష్మణ్, జిల్లా మైనారిటీ సెక్రటరీ రషీద్, ముఖ్ సర్పంచ్ జైపాల్ పాల్గొన్నారు.

డిటిడిఓ ను కలిసిన ఎస్టీ యూనియన్ సభ్యులు



సారంగాపూర్'నవంబర్ 2 (జనం సాక్షి) సారంగాపూర్ మండలానికి చెందిన యస్ టీ యూనియన్ నిర్మల్ జిల్లా ప్రెసిడెంట్ రామారావు రాథోడ్ ఆయనతో పాటు యస్ టీ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్ , యూత్ ప్రెసిడెంట్ ధనరాజ్ సోమవారం జిల్లా డిటిడిఓ మేడం ను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను విన్నవించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలు అందేలా చూడాలని ఆర్ఓఎఫ్ఆర్ భూమి పట్టాలు అందేలా సహకరించాలని కోరారు.

బత్తిని అరవింద్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గీతా కార్మిక సంఘం నాయకులు



ఎల్క తుర్తి నవంబర్2 జనం సాక్షి మండలంలోని బావుపేట గ్రామ సర్పంచ్ బత్తిని రవీందర్ గౌడ్ కుమారుడు బత్తిని అరవింద్ రైలు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాన్ని సోమవారం దశదినకర్మకు హాజరై కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌని.సాంబయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు దూలం ప్రభాకర్, మోటపోతుల రాజుగౌడ్ జనగాని ప్రవీణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని రవీందర్ గౌడ్ కుటుంబములో పెద్దకుమారుడు మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబానికి ఎల్లవేళల గౌడ కులస్తులు అండగా ఉంటామని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో కల్లు గీతా కార్మిక సంఘం మండల అధ్యక్షులు జనగాని లక్ష్మీనారాయణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బత్తిని శ్రీనివాస్ గౌడ్, గౌరవ సలహాదారు గోడిశాల యాదగిరి గౌడ్ జనగాని ప్రవీణ్ గౌడ్, గోడిశాల అర్జున్ గౌడ్, జనగాని శివకుమార్, కల్లెపు రాంబాబు, భగవాన్ గౌడ్, కుర్ర సాంబమూర్తి గౌడ్, గౌడ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, ఎం సంపత్ రావు



ములుగు ప్రతినిధి, నవంబర్ 02(,జనంసాక్షి). ప్రజావాణిలో అందిన అర్జీలను పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, ఎం సంపత్ రావు సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. సోమవారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులు తెలిపిన సమస్యలను విని, వారి దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అర్జీలను సంబంధిత శాఖలవారీగా పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కార చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రజావాణిలో మొత్తం 20 అర్జీలు అందాయి. వీటిలో భూ సమస్యలకు సంబంధించి 8, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఒకటి, ఇతర సమస్యలపై 11 అర్జీలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

బల్దియా ఇంచార్జి అదనపు కమిషనర్‌గా సమ్మయ్య



వరంగల్ ఎంజీఎం, నవంబర్ 2 (జనంసాక్షి):బల్దియా ఇంచార్జి అదనపు కమిషనర్‌గా నియమితులైన సమ్మయ్య సోమవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ టి.వెంకన్నను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు. అదనపు కమిషనర్ జోనా పదవీ విరమణతో ఏర్పడిన ఖాళీ నేపథ్యంలో సీనియర్ అధికారి అయిన సమ్మయ్యకు ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు.

కర్లపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు క్రీడల్లో ముందంజ



గోవిందరావుపేట: నవంబర్ 02(జనం సాక్షి) మండలంలోని కర్లపల్లి ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ చాటినందుకు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాంగు నాయక్. వారిని సత్కరించినారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ చదువు తో పాటు క్రీడలలో కూడా ఆశ్రమ పాఠశాల విద్యార్థులు రాణించినందుకు ఎంతో సంతోషంగా ఉందని చదువుతోపాటు రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చిన ఆదివాసి బిడ్డలను చూస్తుంటే ఎంతో గర్వంగా ఉన్నదని అన్నారు.70వ ఎస్‌జిఎఫ్‌ఐ క్రీడల్లో భాగంగా కర్లపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థి పూనెం రామ్ చరణ్,17 సంవత్సరాల విభాగంలో షాట్ పుట్ అథ్లెటి క్స్ క్రీడలో సంగారెడ్డిలో జరిగే నేషనల్ జూనియర్ మీట్ కు ఎంపిక కాగా అదే ఆశ్రమ పాఠశాలకు చెందిన చల్వాయి గ్రామ సమీపంలోని, కన్నాయి గుంపు గుత్తి కోయ సోదరులు మడవి అర్జున్ 17 సంవత్సరములు,మడవి రాజేష్ 14 సంవత్సరాల కోకో క్రీడా విభాగంలో మేడ్చల్ లో జరిగే రాష్ట్రస్థాయి 70వ ఎస్ జి ఎఫ్ ఐ క్రీడల్లో పాల్గొంటున్నారు అని తెలిపినారు.చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహిస్తున్న ఆశ్రమ పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గాంగు నాయక్.ఈనెల 13, 14, 15 తేదీలలో సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలో జరిగే నేషనల్. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించి సోమవారం నాడు ఘనంగా సన్మానించి,సత్కరించినారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

మహాదేవపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కట్కం అశోక్



మహాదేవపూర్: నవంబర్ 2 (జనంసాక్షి): మహాదేవపూర్ మండలం బెగులూర్ గ్రామానికి చెందిన మాణిపెల్లి లక్ష్మణ్, తెర్కరి కొమ్మలయ్యలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కట్కం అశోక్ అందజేశారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు లబ్ధిదారులకు ఈ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కట్కం అశోక్ మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్సలు పొందుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఆసరాగా నిలుస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. పేదలకు అండగా నిలుస్తూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

చనిపోయిన పెద్దలను స్మరించుకోవాలి

గ్రామాల్లో ఘనంగా ఆత్మల పండుగ వేడుకలు



చెన్నారావుపేట, నవంబర్ 2 (జనం సాక్షి): చనిపోయిన పెద్దలను స్మరించుకోవాలని తిమ్మరాయిని పహాడ్ పునీత రాయప్ప చర్చి ఫాదర్ తుమ్మ యాగారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తిమ్మరాయిని పహాడ్, చెన్నారావుపేట, రాజీవ్ నగర్ కాలనీ, ఖాదర్ పేట, సూర్యాపేట తండా, క్రీస్తునగర్, ఉప్పరపల్లి, కోనాపురం, కాల్ నాయక్ తండా, లింగగిరి, అక్కల్ చెడ తదితర గ్రామాలలో క్రైస్తవులు ఆత్మల పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మృతి చెందిన కుటుంబ సభ్యుల సమాధుల వద్దకు వెళ్లి పూలను సమర్పించి కొవ్వొత్తులను వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం తమ జ్ఞాపకాలను స్మరించుకున్నారు. తదనంతరం తమ కుటుంబ సభ్యుల పేరు మీద పేదలకు దానధర్మాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ లు బెల్లంకొండ నవీన్, జోసఫ్, పునీత రాయప్ప చర్చి గుడి పెద్దలు కొండవీటి ప్రదీప్ కుమార్, రెడ్డి మాస్ కిషోర్, నరిశెట్టి రాజు, పుట్టి సందీప్, మద్దినేని శశాంక్, మల్లవరపు సునీల్, తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



తొర్రూరు , నవంబర్ 2 (జనం సాక్షి):మహబూబాద్ జిల్లా తొర్రూరు మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియ పై తొర్రూరు మండల పార్టీ నాయకులు, గ్రాడ్యుయేట్ ఓటర్లు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించి నవంబర్ 6 వ తేది వరకు నమోదు చేసుకునే అవకాశం ఉంది కావున పట్టభద్రులు అందరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి అని పిలుపు ఇచ్చిన లిరాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు .ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ ఇంచార్జి లు తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు -- మన బాధ్యత మన ఐక్యతే మన బలం

కోతుల సమస్యల పరిష్కార దిశగా ఫైట్ ఫర్ బచ్చన్నపేట



బచ్చన్నపేట (జనం సాక్షి): బచ్చన్నపేట గ్రామంలో కోతుల సమస్య పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ సెక్రటరీ తో సమావేశం నిర్వహించిన ఫైట్ ఫర్ బచ్చన్నపేట యువత. ఈ సమావేశంలో గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాల్సిన ఆవశ్యకతను తెలియజేయడం జరిగింది. మన గ్రామంలో ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టే దిశగా చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొని, మన గ్రామ సమస్య పరిష్కారం కోసం తమ విలువైన సమయాన్ని కేటాయించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ మన ఐక్యతే మన బలం మన గ్రామ సమస్యల పరిష్కారమే మన లక్ష్యం అన బచ్చన్నపేట అభివృద్ధి కోసం యువత నిరంతరం ముందుంటుంది అని తెలిపారు.

రంగాపురం పాఠశాలలో ఇంకుడు గుంత ఏర్పాటు



నల్లబెల్లి, నవంబర్ 02 (జనంసాక్షి): వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడమే లక్ష్యంగా మండలంలోని రంగాపురం గ్రామపంచాయతీ సోమవారం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా వి.బి.జి. రామ్ జీ రంగాపురం ఉన్నత పాఠశాలలో రూఫ్‌టాప్ రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు మాట్లాడుతూ.. పాఠశాల భవనం పైకప్పుపై పడే వర్షపు నీటిని పైపుల ద్వారా సేకరించి, ఇంకుడు గుంతలోకి మళ్లించేలా నిర్మాణం ఏర్పాటు చేశామని చెప్పారు. నీరు శుద్ధి అయ్యేలా గుంతలో కంకర, ఇసుక తదితర వడపోత పొరలను ఏర్పాటు చేసామన్నారు. దీంతో వర్షపు నీరు వృథాగా బయటకు వెళ్లకుండా భూమిలోకి ఇంకి భూగర్భ జలాల పెంపునకు దోహదపడతాయని తెలిపారు. వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవడంతో పాటు భవిష్యత్తులో నీటి అవసరాలను తీర్చేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని ఆమె వివరించారు. గతం కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మేడిపల్లి రామారావు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ షాపులను తనిఖీ చేసిన డ్రగ్ ఇన్స్పెక్టర్ పావని



టేకుమట్ల నవంబర్ 02 జనంసాక్షి జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వినాయక మెడికల్ షాప్ లో ఆకస్మికంగా డ్రగ్ ఇన్స్పెక్టర్ పావని, ఎస్ఐ అమూల్య తనిఖీలు చేశారు. మెడికల్ షాపులో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని డ్రగ్ ఇన్స్పెక్టర్ పావని ఎస్ఐ అమూల్య సూచించారు. ఈ సందర్భంగా షాపులో ని మందుల నిల్వలు, మందుల కొనుగోలు, అమ్మకాల బిల్లులు గడువు ముగిసిన మందులు, డ్రగ్ లైసెన్స్, ఫార్మసిస్ట్ వివరాలు రికార్డులను పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన మందులు అందించాలని వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా నిబంధనలు విరుద్ధంగా మందులు విక్రయించకూడదని సూచించారు. గడువు ముగిసిన మందులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట మెడికల్ షాపుల యజమానులు నిబంధనలు పాటించాలని డ్రగ్స్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

పట్టభద్రుల ఓటరు నమోదుకు హెల్ప్‌డెస్క్ సేవలు వినియోగించుకోవాలి

జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి



ములుగు ప్రతినిధి, నవంబర్ 02(జనంసాక్షి). పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో పేర్ల నమోదుకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వం కోసం హెల్ప్‌డెస్క్ సేవలను వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి సూచించారు. సోమవారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్ల జాబితా తయారీకి సంబంధించి ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను జిల్లా కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దరఖాస్తు విధానం, ఓటర్ల జాబితాకు సంబంధించిన వివరాలను తెలుసుకోవడంతో పాటు నమోదు ప్రక్రియపై సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రులు అవసరమైన వివరాలను తెలుసుకొని, నిర్ణీత నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజ్‌కుమార్, సూపరింటెండెంట్ సలీం, డిప్యూటీ తహసీల్దార్ నితీష్, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్, జూనియర్ అసిస్టెంట్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రహదారిపై పొంచి ఉన్న ప్రమాదం

వాహనదారులు ప్రయాణికులుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు



గోవిందరావుపేట నవంబర్ 02(జనంసాక్షి) మండలంలో 163 వ జాతీయ రహదారి వెంట ఏర్పడిన బురదతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరి కోత అనంతరం వరి కోత మిషన్ జాతీయ రహదారి వెంట వెళ్లే క్రమంలో మిషన్ లో ఉన్న మట్టి అంతా రహదారిపై పడి రహదారి మొత్తం మట్టిమయం అయింది. వచ్చి రాణి చినుకులతో ఆ మట్టి కాస్త రహదారి మీద బురదమయంగా మారింది. ద్విచక్ర వాహనదారులు జారిపడే ప్రమాదం నెలకొనగా, పాదచారులు సైతం నడిచేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ప్రాంతంలో మట్టి పేరుకుపోవడంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రహదారిపై మట్టి, బురద తొలగించి ప్రయాణానికి అనుకూలంగా తీర్చిదిద్దాలని స్థానికులు కోరుతున్నారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారిపై పేరుకుపోయిన మట్టిని తొలగించి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని వాహనదారులు, స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

గణపురం ఆదర్శ పాఠశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలకేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఐఐటీ-జేఈఈ, నీట్, క్లాట్ పోటీ పరీక్షలకు నాణ్యమైన శిక్షణ అందించేందుకు పాక్షిక సమయ అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి లలిత తెలిపారు. ఐఐటీ-జేఈఈ, నీట్ శిక్షణకు గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, వృక్ష శాస్త్రం, జంతు శాస్త్రం విభాగాల్లో ఆరు పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. సంబంధిత పాఠ్యాంశంలో విద్యార్హతలు, బోధనా నైపుణ్యం, అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని, ఎంపికైన వారికి గంటకు ఆరు వందల యాభై రూపాయల చొప్పున గౌరవ వేతనం చెల్లిస్తారని తెలిపారు. అభ్యర్థుల విద్యార్హతలు, అనుభవం పరిశీలించి అవసరమైతే ప్రదర్శన తరగతులు, ముఖాముఖి నిర్వహించి ప్రతిభ ఆధారంగా ఎంపిక చేస్తారని, ఇది పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన గంటల వారీ నియామకమని, శాశ్వత ఉద్యోగానికి ఎలాంటి హక్కు ఉండదని స్పష్టం చేశారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హత, అనుభవ ధ్రువపత్రాలు, జీవన వివరాలతో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం, భూపాలపల్లిలో సంప్రదించాలని, దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ నవంబర్ 5 సాయంత్రం 5 గంటలని తెలిపారు.

పంగిడిపల్లి శివారు చెరువులో మట్టి అక్రమ తరలింపుపై చర్యలు తీసుకోవాలి

ప్రజావాణిలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



టేకుమట్ల నవంబర్ 02 జనంసాక్షి టేకుమట్ల: మండలంలోని పంగిడిపల్లి గ్రామ శివారులో ఉన్న చెరువులో మట్టిని తీసిన వారిపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామ్ రామ్ చందర్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో టేకుమట్ల తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. పంగిడిపల్లి గ్రామ శివారులోని చెరువులో మట్టిని తీసి తరలించిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని వారు కోరారు. చెరువులు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరమైనవని, వాటి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. చెరువులో మట్టిని అనుమతులు లేకుండా తీసినట్లయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మట్టి తవ్వకాలకు సంబంధించిన అనుమతులు, అధికారుల పర్యవేక్షణపై విచారణ చేపట్టాలని అధికారులను కోరారు. ప్రభుత్వ చెరువుల పరిరక్షణకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని మారపల్లి మల్లేష్, రామ్ రామ్ చందర్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి అంబాల అశ్వద్ధామ తదితరులు పాల్గొన్నారు

మల్లంపల్లి పేరుకే మండలమా?

పెండింగ్‌లో ఉన్న కార్యాలయాలను వెంటనే ప్రారంభించాలి

- **మౌలిక సదుపాయాలు నిల్? కరువు మండలంగా ప్రకటించాలి**
- **ప్రజావాణిలో ఎంపీడీఓకు బీఆర్ఎస్ నాయకుల వినతిపత్రం**
- **అభివృద్ధి పేరుతో ప్రకటనలే తప్ప ఆచరణ ఏదని ప్రశ్న?**



మల్లంపల్లి,నవంబర్02(జనం సాక్షి): మల్లంపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, అత్యవసర మౌలిక సదుపాయాలను తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు సోమవారం మండల ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీఓకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మల్లంపల్లి మండల ఏర్పాటుకు సంబంధించిన ప్రాథమిక గెజిట్ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విడుదలై మూడేళ్లు, తుది గెజిట్ విడుదలై రెండేళ్లు గడుస్తున్నా ప్రజలకు పూర్తిస్థాయి మండల సౌకర్యాలు అందుబాటులోకి రాకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.మండలం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నా శాశ్వత భవనాల నిర్మాణం కేవలం ఎంపీడీఓ, ఎమ్మార్వో కార్యాలయాలకే పరిమితం కావడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఆసుపత్రి లేదు.108 అంబులెన్స్ సౌకర్యం లేదు.పోలీస్ స్టేషన్ లేదు.బస్టాండ్ లేదు.ఇతర కీలక ప్రభుత్వ కార్యాలయాల ఊసే లేదు.మండల అభివృద్ధి పేరుతో ప్రకటనలు,హామీలు వినిపిస్తున్నాయే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్న సౌకర్యాలు మాత్రం శూన్యమని విమర్శించారు.రెండు కార్యాలయాల భవనాల నిర్మాణమే అభివృద్ధి అన్నట్లుగా వ్యవహరించడం బాధాకరమని, మిగిలిన ముఖ్యమైన కార్యాలయాల ఏర్పాటుపై పాలకులకు చిత్తశుద్ధి ఉందా? లేదా? అని నిలదీశారు. మాటల్లో కార్యాలయాల నిర్మాణం,ప్రకటనల్లో అభివృద్ధి,ఆచరణలో మాత్రం ప్రజలకు నిరీక్షణే మిగిలిందని వ్యంగ్యంగా విమర్శించారు.గత ప్రజావాణి కార్యక్రమాల్లో ప్రజలు సమర్పించిన దరఖాస్తులకు ఇప్పటివరకు పరిష్కారం లభించకపోవడంతో ప్రజల్లో తీవ్ర నిరాశ నెలకొందని,సమస్యలు పరిష్కారం కాకపోవడం వల్లే గత మండల ప్రజావాణిలో ప్రజలు దరఖాస్తులు సమర్పించని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.అదేవిధంగా, మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న కరువు పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని మల్లంపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులకు తగిన ప్రభుత్వ సహాయం అందించాలని డిమాండ్ చేశారు.మండలం ఏర్పాటు చేయడం మాత్రమే అభివృద్ధి కాదు.ప్రజలకు అవసరమైన కార్యాలయాలు,వైద్య సదుపాయాలు, అత్యవసర సేవలు అందుబాటులోకి వచ్చినప్పుడే మండల ఏర్పాటు లక్ష్యం నెరవేరుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు ప్రకటనలకు పరిమితం కాకుండా కార్యాచరణతో అభివృద్ధిని నిరూపించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు మొర్రి రాజు,మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్,సీనియర్ నాయకులు నారోజు హరినాథ్,చిట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ యువజన సంఘ నాయకులు మెరుగు రాజు,మూడెడ్ల నవీన్,మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు మరియు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యాసంగిలో ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యతివ్వాలి

మండల వ్యవసాయశాఖ అధికారి చేరాలు





మంగపేట, నవంబర్ 02 (జనంసాక్షి) మండలంలోని గంపోనిగూడెం రైతు వేదిక వద్ద మండల విత్తన డీలర్లతో మండల వ్యవసాయశాఖ అధికారి చేరాలు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్నినో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రానున్న యాసంగి సీజన్‌లో నీటి లభ్యత, భూగర్భ జలమట్టాలు, విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు తగిన పంటలను ఎంపిక చేసుకోవాలని కోరారు. తక్కువ నీటి వినియోగంతో, స్వల్పకాలంలో చేతికి వచ్చే ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. యాసంగిలో నీటి వనరులపై ఒత్తిడి పెరిగే అవకాశాలను బట్టి, మండలంలోని రైతులంతా పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయల సాగును ప్రోత్సహించాలని సూచించారు. ఒకవేళ వరి సాగు చేయాలనుకునే రైతులు తప్పనిసరిగా స్వల్పకాలిక వరి వంగడాలను ఎంపిక చేసుకొని, పంట త్వరగా చేతికి వచ్చేలా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి మహేష్, ఫర్టిలైజర్ డీలర్స్, విత్తన డీలర్లు పాల్గొన్నారు.

గ్రామ పారిశుద్ధ కార్మికులకు
పోస్ట్ ఆఫీస్‌లో ప్రీమియం చెల్లించిన బిల్ల యాదగిరి గ్రామ సర్పంచ్

గ్రామ సర్పంచిని అభినందించిన పారిశుద్ధ కార్మికులు



వేలేరు నవంబర్: 2 (జనం సాక్షి) పారిశుద్ధ కార్మికుల కుటుంబాన్ని అండగా నిలిచి మా కుటుంబం భరోసా కై మాకు తపాల కార్యాలయంలో పీఎం చెల్లించిన గ్రామ సర్పంచ్ వేలేర్ గ్రామపంచాయతీ సిబ్బందికి ఒక్కరికి 15 లక్షల(పదిహేను లక్షల) రూపాయల (ఇన్సూరెన్స్) బీమాకు, 18 మంది కి సంబంధించిన, వార్షిక బీమా ప్రీమియం డబ్బులు చెల్లించిన బిల్లా యాదగిరి గ్రామ సర్పంచ్ అనంతరం మాట్లాడుతూ... గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులగాపనిచేస్తున్న సిబ్బందికి ఒక్కొక్కరికి 15 లక్షల రూపాయల బీమా ఇన్సూరెన్స్ (తపాలా శాఖ) పోస్ట్ ఆఫీస్ ద్వారా ఇన్సూరెన్స్ కు సంబంధించిన వార్షిక ప్రీమియం డబ్బులను చెల్లించడం జరిగింది. గ్రామపంచాయతీ లో క్షేత్రస్థాయిలో వివిధ సేవలందిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి, ప్రమాదవశాత్తు ఏమైనా సంఘటన జరిగినప్పుడు వారి కుటుంబ సభ్యులకు, ఆర్థిక భద్రత ఉండాలని ఉద్దేశంతో ఈ ఇన్సూరెన్స్ ను చేయడం జరిగిందని, జరిగిందని అన్నారు.

బిల్లా యాదగిరిని అభినందించిన పారిశుద్ధ కార్మికులు

గ్రామంలో అభివృద్ధి పరిశుభ్రత అమలు చేయడంలో ముఖ్యపాత్ర వహిస్తున్నటువంటి మా పారిశుద్ధ కార్మికుల వారి యొక్క ఆరోగ్య క్షేమం కొరకై ప్రమాదవశాత్తు ఏమైనా జరిగినట్లయితే మా కుటుంబ నికి ఆసరా కొరకై పోస్ట్ ఆఫీస్ లో మా అందరికీ వార్షిక ప్రీమియం చెల్లించినందుకు పా కార్మికులందరూ సర్పంచ్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిపి కార్యదర్శి విజయ, తపాల శాఖ (పోస్ట్ ఆఫీస్) అధికారి నవ్య, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులకు మద్యం పంపిణీ చేస్తున్న వైన్ షాపుల లైసెన్సులు తక్షణం రద్దు చేయాలి

ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం బెల్ట్ షాపులు

జిల్లా కలెక్టర్‌కు వినత పత్రం అందించిన కల్లుగీత కార్మిక జిల్లా అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్



ఎల్కతుర్తి నవంబర్ 2 జనం సాక్షి నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాపు యజమానులు బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అలాంటి వైన్ షాపులను గుర్తించి వాటి లైసెన్సును రద్దు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ చౌహత్ బాచ్ పేయికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక రేట్లకు బెల్ట్ షాపులకు పంపిణీ చేస్తూ లాభాలు దండుకుంటున్నారనివాదన ఉన్నప్పటికీ ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యానికి నిదర్శనం అన గ్రామాల్లో కిరణం షాపుల కంటే మద్యం షాపుల దుకాణాలు ఎక్కువ అయ్యాయని ఈ సందర్భంగా అన్నారు ఎల్కతుర్తి మండల కేంద్రములో రెండు వైన్స్ షాపులో అధిక ధరలకు విక్రహిస్తూ న్నారని ఆరోపణలు ఉన్నప్పటికీ మండలములో వివిధ గ్రామాలలో 150నుండి 200వందల వరకు బెల్ట్ షాపులాకు సూర వైన్స్ నుండి మద్యం సరఫరా అవుతూ. ఒక్కొక్క బెల్ట్ షాపు నుండి పదివేల డిపాజిట్ తో చేయించి ఎంఆర్పి రేటు కంటే అధిక ధరలను విక్రయిస్తున్నారని అలా చేయడం వల్ల గౌడ కులస్తులను దివాలా దిశగా మారుతున్నారని బెల్ట్ షాప్‌ల వలన కల్లుగీత కార్మికులకు అన్యాయం జరుగుతుందని ఆయన మండిపడ్డారు ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు అందిస్తూ సమావేశం ఏర్పాటు చేశారు అదేవిధంగా గ్రామాల్లో 12 గంటల దాకా తెరిసి ఉదయం 4 గంటల వరకు బెల్ట్ షాపులు తెరిసి ఉండడం పై బెల్ట్ షాపులు ఉండడంవల్ల కల్తి మందు తాగి ప్రజలు మృత్యువాత పడుతున్నారని గ్రామాల్లో అధిక రేట్లకు మద్యం విక్రయిస్తూ ప్రజలు అప్పుల ఊబిలో పడుతున్నారని అన్నారు ఈ నేపథ్యంలో , బెల్ట్ షాపుల వలన నేరాల రేటు ఎక్కువగా నమోదవుతుందని . బెల్ట్ షాపుల వలన కల్లుగీతా వృత్తి ప్రత్యక్షంగా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. బెల్ట్ షాప్‌ల విషయంలో ప్రేక్షక పాత్ర వహిస్తున్న ఎక్సైజ్ సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, స్థానిక పోలీసులను అలర్ట్ చేసి బెల్ట్ షాపులను కట్టడి చేయాలని, గీతా వృత్తిని ఆధునికరించడానికి తక్షణమే చర్యలు చేపట్టాలని వారు కోరారు. బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో వేలాది మంది గీతా కార్మికులతో ఆందోళన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌని సాంబయ్య గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కారంగుల రవి గౌడ్ పాల్గొన్నారు.

ప్రతి రైతు ఫార్మర్ ఐడీ నమోదు చేసుకోవాలి

మొబైల్ యాప్ ద్వారా రైతులకు స్వీయ నమోదు సౌకర్యం జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి

ఫార్మర్ రిజిస్ట్రీ నమోదుపై విస్తృత అవగాహన కల్పించాలి



ములుగు ప్రతినిధి, నవంబర్ 02(జనంసాక్షి). జిల్లాలోని ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకొని ఫార్మర్ ఐడీ పొందాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి సూచించారు. ఇంకా నమోదు చేసుకోని రైతులను గుర్తించి, నమోదు ప్రక్రియను పూర్తి చేసుకునేలా వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో అగ్రిస్టాక్--ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు, జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటుపై జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావుతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫార్మర్ రిజిస్ట్రీ, జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా వ్యవసాయ అధికారి కన్వీనర్‌గా, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు సభ్యులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి రైతు ఫార్మర్ ఐడీ పొందేలా కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఫార్మర్ ఐడీ వివిధ శాఖల సేవలను పొందేందుకు ఏ విధంగా ఉపయోగపడుతుందనే అంశంపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు తమ సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి లేదా మీసేవ కేంద్రం, కామన్ సర్వీస్ సెంటర్‌కు వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవచ్చని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన ఆండ్రాయిడ్ మొబైల్ యాప్ ద్వారా రైతులు స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మొబైల్ యాప్ ద్వారా స్వీయ నమోదు చేసుకునే విధానాన్ని జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు. స్వీయ నమోదు విధానానికి సంబంధించిన వీడియోను వివిధ శాఖల అధికారులు, రైతుల వాట్సాప్ గ్రూపుల్లో విస్తృతంగా పంచుకోవాలని సూచించారు. ఇంకా నమోదు చేసుకోని ప్రతి రైతుకు సమాచారం చేరవేసి, ఫార్మర్ రిజిస్ట్రీ నమోదులు పెరిగేలా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

శంభునిపేట, కరీమాబాద్ తదితర ప్రాంతాలకు సిటీ బస్సు సౌకర్యం కల్పించాలి



వరంగల్ ఎంజీఎం, నవంబర్ 2 (జనంసాక్షి): ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌కు స్వచ్ఛంద సంస్థల వినతి వరంగల్ నగరంలోని శంభునిపేట, కరీమాబాద్, ఎస్ ఆర్ ఆర్ తోట, బట్టల బజార్ మరియు మట్టేవాడ ప్రాంతాల మీదుగా నూతన సిటీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం టీజీఎస్ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కి పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. ఈ ప్రాంతాలలో వేలాది కుటుంబాలు నివసిస్తున్నాయని, సరైన సిటీ బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు, కార్మికులు, మహిళలు మరియు చిరు వ్యాపారులు ప్రైవేటు ఆటోలను ఆశ్రయించి తీవ్ర ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటున్నారని, వారు ఈ వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రజల రద్దీని మరియు అవసరాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఈ కొత్త బస్సు రూట్‌ను ప్రారంభించాలని వారు కోరారు. ఆర్ఎం కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సాదుల పూర్ణచందర్, వెంకటేశ్వర ఫౌండేషన్ అధ్యక్షులు బి. రాజు (బొల్లం రాజు), మరియు వరంగల్ నగర్ టౌన్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొండె రాజు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ తిరుపతి ఆధ్వర్యంలో ఎంపీడీఓకు వినతి

కత్తెర్ల గ్రామంలో తాగునీటి బోరు బావి మంజూరు చేయాలని డిమాండ్



తాండూర్, నవంబర్ 02(జనం సాక్షి) మంచిర్యాల జిల్లా: తాండూర్ మండల పరిధిలోని ద్వారకాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల కత్తెర్ల గిరిజన గ్రామంలో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. ఈ విషయమై ద్వారకాపూర్ గ్రామ సర్పంచ్ తిరుపతి ఆధ్వర్యంలో స్థానిక అధికారులు, ఎంపీడీఓ గారి దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. గ్రామంలో మంచినీటి వసతి లేకపోవడంతో స్థానిక గిరిజన ప్రజలు నీటి కోసం మైళ్ల దూరం నడవాల్సి వస్తోందని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తాగునీటి కోసం గ్రామస్థులు సమీపంలోని పంట పొలాల్లో ఉన్న వ్యవసాయ బావులు, బోరు బావులపై ఆధారపడుతున్నారని, అక్కడి నుండి నిత్యం నీరు తెచ్చుకోవడం ప్రాణసంకటంగా మారిందని పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఈ విషయమై ప్రత్యేక అధికారికి, అలాగే ఎంపీడీఓ కి కూడా స్వయంగా వివరించినట్లు సర్పంచ్ తిరుపతి తెలిపారు. రాబోయే కాలంలో ఎండల ప్రభావంతో ఈ సమస్య మరింత జటిలమయ్యే ప్రమాదం ఉందని, కాబట్టి అధికారులు తక్షణమే స్పందించి కత్తెర్ల గ్రామానికి కొత్త తాగునీటి బోరు బావిని మంజూరు చేసి, గ్రామ ప్రజల నీటి కష్టాలను తీర్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

కాసిపేట 1వ గనిని సందర్శించిన జనరల్ మేనేజర్



కాసిపేట నవంబర్ 2 (జనం సాక్షి) కాసిపేట 1 ఇంక్లైన్ గని ని మందమర్రి జనరల్ మేనేజర్ ఎన్. రాధ క్రిష్ణ సందర్శించి 2026-27 సంవత్సరానికి బొగ్గు ఉత్పత్తి నిర్దేశించిన వార్షిక లక్ష్యానికి చేరుకునేందుకు పలు సూచనలు చేశారు. ఉత్పత్తిలో మెరుగైన ఫలితాలు చేరుకుంటున్న ఇంకా ఉత్పత్తిని తీసి లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. గనిలో పనులను పరిశీలించారు. యంత్రాలల ను సరైన విదంగా ఉపయోగించుకోవాలని అన్నారు. గనిలో తీసుకుంటున్న రక్షణ చర్యలను పర్యవేక్షించి అధికారులకు,ఉద్యోగులకు సూచనలు చేశారు.రక్షణ విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని అన్నారు. రక్షణ,ఉత్పత్తి రెండు సమానమైనవని అన్నారు. జనరల్ మేనేజర్ తో పాటు కళ్యాణి ఖని ఏజెంట్ అబ్దుల్ ఖాదీర్,ఐ ఈ డి డిప్యూటి జనరల్ మేనేజర్ కిరణ్ కుమార్,మేనేజర్ సతీష్,రక్షణాధికారి సురేష్,సర్వేయర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆట దుస్తువుల పంపిణీ



ఖానాపూర్ నవంబర్ 02 (జనం సాక్షి) మండలంలోని పాత ఎల్లాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ సోమవారం ఆట వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వులు నింపిన ఆయన సేవాభావాన్ని పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రశాంత్ రెడ్డితో పాటు పాఠశాల సిబ్బంది, పలువురు నాయకులు, కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పంట నష్టం 33 శాతం పైబడితేనే పరిహారం - రైతు భరోసా యాప్‌లో నమోదుకు ఆదేశం

ఆ రైతులకే ఇన్ పుట్ సబ్సిడీ.. నవంబర్ 10 లోగా జాబితా అందజేయాలి

రాష్ట్ర వ్యవసాయ శాఖ నుంచి ఆదేశాలు జారీ





మావల నవంబర్ 03(జనం సాక్షి): తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో రైతులు తాము వేసిన పంటలకు సరి అయిన దిగుబడి రాక. నష్టబోయే స్థితి ఉండటం వల్ల కరువు జిల్లాగా ప్రకటించాలని రైతులు ప్రభుత్వానికి సూచిస్తున్నారు.పంట నష్టం జరిగినట్టు ఓ రైతు అధికారులతో మొర పెట్టుకున్నారు. ఆ పొలాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) సందర్శిస్తారు. 33 శాతం పైబడి పంట నష్టం ఉంటేనే ఆ క్షేత్రాన్ని గుర్తిస్తారు. ఆ తర్వాత గణన చేపడతారు. నష్టం అంతకంటే తక్కువగా ఉంటే దాన్ని పరిగణలోకి తీసుకోరు. రాష్ట్ర ప్రభుత్వం కరువు ప్రభావిత మండలాలను ప్రకటించిన తర్వాత తాజాగా పంట నష్ట గణన చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ నుంచి క్షేత్రస్థాయిలో తాజాగా ఆదేశాలు వెలబడ్డాయి. దీనికి సంబంధించి పలు మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ గణనను క్రమబద్ధంగా, పారదర్శకంగా, ఖచ్చితమైన పద్ధతిలో నిర్వహించాలని పేర్కొంది.

రైతు వారీగా పరిశీలన..

కరువు ప్రభావిత మండలాల్లో ఆయా రైతులు తమ చేలల్లో పంట నష్టం జరిగిందని అధికారులకు మొర పెట్టుకున్న తర్వాత.. ఆ క్షేత్రాన్ని ఏఈఓలు సందర్శించాలని ఆదేశించింది. గ్రామాల వారీగా పంట నష్ట గణన పట్టికను తయారు చేసి అర్హత ఉన్న, దెబ్బతిన్న పొలాలన్నింటిని కవర్ చేసేలా గణనను క్రమ పద్ధతిలో నిర్వహించాలని ఆదేశాల్లో స్పష్టం చేశారు. నష్టం అంచన ఖచ్చితత్వాన్ని ద్రువీకరించి ఆ వివరాలను రైతు భరోసా యాప్‌లో పొందుపర్చిన కరువు వానకాలం 2026 పంట నష్ట నమోదు మాడ్యుల్‌లో పొందుపర్చాలి. గణన జాబితాలు, ఇన్‌పుట్ సబ్సిడీ ప్రతిపాదనలను జిల్లా వ్యవసాయ అధికారి ద్రువీకరించిన తర్వాత దాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేయాల్సి ఉంటుందని ఆదేశాల్లో పేర్కొన్నారు. నవంబర్ 10లోగా సమర్పించాలని స్పష్టం చేశారు.

జిల్లాలో ఇది పరిస్థితి..

జిల్లాలో వానకాలం సీజన్‌లో 5లక్షల 94వేల ఎకరాల్లో పత్తి, సోయాబీన్, కందులు, ఇతరత్ర పంటలు సాగయ్యాయి. దీంట్లో పత్తి అత్యధికంగా 4లక్షల 37వేల ఎకరాల్లో సాగైంది. వానకాలం సీజన్‌లో జిల్లాలో 33 శాతం లోటు వర్షపాతం నమోదైంది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కరువు ప్రభావిత మండలాలను గుర్తించగా, జిల్లాలో ఏకంగా 20 మండలాలను వీటిలో పొందుపర్చారు. దాంట్లో నాలుగు మండలాల్లో తీవ్రంగా, 16 మండలాల్లో మధ్యస్థంగా కరువు ఉన్నట్లు పేర్కొన్నారు. వర్షాభావం కారణంగా పలుచోట్ల పంటలు వాడిపోయాయి, ఎండిపోయాయి. దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపింది. సరైన దిగుబడులు రాకపోవడంతో రైతన్నలు తీవ్ర ఆవేదనలో ఉన్నారు. జిల్లా పరంగా 1లక్ష 30వేల ఎకరాల నుంచి 1లక్ష 47వేల ఎకరాల వరకు ఇలా నష్టపోయినట్టు ప్రాథమికంగా తెలుస్తోంది. పంట నష్ట గణన ద్వారా ఈ వివరాలన్ని తెలియనున్నాయి.

రైతు వారీగా సర్వే..

పంట నష్ట సర్వే చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి. రైతు వారీగా నష్టాన్ని అంచన వేయడం జరుగుతుంది. 33 శాతం నష్టం పైబడిన చేలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుంది. రైతుల జాబితాను తయారు చేస్తాం. ప్రభుత్వానికి పంపిస్తాం. దానికి అనుగుణంగా ఇన్‌పుట్ సబ్సిడీకి ఆయా రైతులు అర్హత పొందుతారు.

పెద్ద చెరువు కట్ట మరమ్మతు పనులను ప్రారంభించిన సర్పంచ్ ముడిమడుగుల సురేష్

- రైతుల సౌకర్యమే లక్ష్యంగా గ్రామ అభివృద్ధికి కృషి
- సమస్యను వివరించిన వెంటనే స్పందించిన సర్పంచ్
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు, గ్రామస్తులు



తాండూర్, నవంబర్ 02(జనం సాక్షి) తాండూరు గ్రామపంచాయతీ పరిధిలోని పెద్ద చెరువు కింద సాగు చేసుకునే రైతుల సమస్యలపై గ్రామ సర్పంచ్ ముడిమడుగుల సురేష్ తక్షణమే స్పందించారు. చెరువు కట్టపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని, అలాగే కట్ట చుట్టూ ముళ్ల కంపలు పెరిగి నడవడానికి కూడా వీలు లేకుండా పోయిందని రైతులు ఈరోజు సర్పంచ్ సురేష్ గారిని కలిసి తమ ఆవేదనను తెలియజేశారు. రైతుల సమస్యలను విన్న సర్పంచ్ ముడిమడుగుల సురేష్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించారు. రైతులకు, గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు జేసీబీ సహాయంతో ముళ్ల కంపల తొలగింపు ప్రక్రియను చేపట్టారు. అదేవిధంగా, కట్టపై ఉన్న గుంతలను పూడ్చేందుకు మొరం పోయించి, చెరువు కట్ట మరమ్మతు పనులను యుద్ధప్రతిపాదికన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రైతుల సౌకర్యమే లక్ష్యంగా తాండూరు గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. అనంతరం నాయకులు, గ్రామస్తులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ఈ మరమ్మతు పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, ఉప సర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ, వార్డు సభ్యులు అరుణ్, బండి రమేష్, కాంగ్రెస్ నాయకులు సఫా హరీష్, కంపెల్లి శ్రీనివాస్ లతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. తమ సమస్యపై తక్షణమే స్పందించి పనులు ప్రారంభించిన సర్పంచ్ సురేష్‌కి ఈ సందర్భంగా రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆస్తి పన్ను వసూలు వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్



ఆసిఫాబాద్ , నవంబర్ 2, (జనం సాక్షి) జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను వసూలు, బకాయిల సేకరణను వేగవంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను 100 శాతం సాధించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపాలిటీల కమిషనర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బందితో ఆస్తి పన్ను వసూళ్ల పురోగతిపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి, పట్టణ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ఆస్తి పన్ను సేకరణ కీలకమని తెలిపారు. బిల్ కలెక్టర్లు, రెవెన్యూ సిబ్బంది క్షేత్రస్థాయిలో వార్డుల వారీగా పర్యటించి 100 శాతం పన్ను వసూలు పూర్తి చేయాలని, దీర్ఘకాలిక బకాయిలు ఉన్న వాణిజ్య సముదాయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిక మొత్తం బకాయిదారులను గుర్తించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పన్ను సేకరించాలని తెలిపారు. పట్టణ ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సి.డి.ఎం.ఎ. పోర్టల్, డిజిటల్ మాధ్యమాల ద్వారా సులభంగా పన్నులు చెల్లించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. నూతనంగా నిర్మించిన భవనాలు, విలీన ప్రాంతాలలో నిబంధనల ప్రకారం వెంటనే ఆస్తి పన్ను అసెస్మెంట్ పూర్తి చేయాలని తెలిపారు. పన్ను వసూళ్లలో అలసత్వం వహించే అధికారులు, సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా లక్ష్యాలను అధిగమించేలా సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపల్ కమిషనర్లు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి మండల గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

కేవీపీస్ జిల్లా కార్యదర్శి దుర్గం.దినకర్ డిమాండ్



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 02(జనంసాక్షి): వాంకిడి మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఉన్న వెలిగి, చౌపనగూడ, బంబార, మరియు బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలతో పాటు శాటిలైట్ పాఠశాలల్లో తక్షణమే కనీస వసతులు కల్పించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీస్) కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం నాడు జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి జాదవ్.అంభాజీ కి సంఘం తరఫున వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ మాట్లాడుతూ, మారుమూల గిరిజన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సత్సంకల్పంతో ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేసినప్పటికీ, వాటి నిర్వహణను మరియు కనీస వసతుల కల్పనను పూర్తిగా విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. మారుమూల గిరిజన విద్యార్థుల భవిష్యత్తును, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా అధికారులు స్పందించి, వాంకిడి మండలంలోని ఆశ్రమ పాఠశాలల్లో తగినన్ని అదనపు గదులను నిర్మించాలని, స్నానపు గదులు, మరుగుదొడ్ల సంఖ్యను పెంచి మౌలిక వసతుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని, అధికారులను ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు వల్లూరి.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గూడెం సత్యదేవుని ఆలయంలో నాణ్యతలేని వ్రత సామాగ్రి!

పురుగులు పట్టిన పసుపు, పోకలు, ఖర్జూరాలు విక్రయిస్తున్నారంటూ భక్తుల ఆరోపణలు



దండేపల్లి, నవంబర్ 2 (జనంసాక్షి): మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గూడెం గ్రామంలోని శ్రీ సత్యనారాయణ స్వామి (సత్యదేవుని) ఆలయంలో వ్రతాలు నిర్వహించుకునే భక్తులకు అందించే వ్రత సామాగ్రి నాణ్యతపై తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వ్రతాలకు సంబంధించిన పసుపు కొమ్ములు, పోకలు, ఖర్జూరాలు తదితర సామాగ్రిలో పురుగులు పట్టి, నాణ్యత కోల్పోయిన వస్తువులను భక్తులకు అందిస్తున్నారని మహిళా భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భక్తి శ్రద్ధలతో స్వామివారి ఆలయానికి వచ్చి వ్రతాలు నిర్వహించుకునే భక్తులకు నాణ్యమైన సామాగ్రి అందించాల్సిన బాధ్యత ఆలయ అధికారులపై ఉందని మహిళలు పేర్కొంటున్నారు. అయితే పలుమార్లు ఆలయ అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి విన్నవించినప్పటికీ తగిన స్పందన కనిపించడం లేదని ఆరోపిస్తున్నారు. వ్రతాల కోసం భక్తులు డబ్బులు చెల్లించి సామాగ్రి తీసుకుంటున్నప్పుడు కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఆలయంలో ఇలాంటి పరిస్థితులు కొనసాగితే భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆలయ ఈఓ స్పందించి వ్రత సామాగ్రిని పరిశీలించి, నాణ్యతలేని వస్తువుల విక్రయాలను నిలిపివేయాలని మహిళా భక్తులు కోరుతున్నారు. బాధ్యులపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై విచారణ త్వరితగతిన పూర్తి చేయాలి

కలెక్టర్‌కు వినతి



ఖానాపూర్ నవంబర్ 02 (జనం సాక్షి) పట్టణ పొలిమేరలోని కొమురం భీమ్ చౌరస్తా వద్ద గత ప్రభుత్వ హయాంలో కేటాయించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులపై సమగ్ర విచారణ త్వరితగతిన పూర్తి చేయాలని సిపిఐ (ఎంఎల్) ప్రజా పంట ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. వినతిపై స్పందించిన కలెక్టర్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడారు. గత ప్రభుత్వంలో నిబంధనలకు విరుద్ధంగా లబ్ధిదారులను ఎంపిక చేశారని, ఆ పొరపాట్లను సరిదిద్ది అనర్హులను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. విచారణ పేరుతో అధికారులు కాలయాపన చేయడం సరికాదని, అర్హత, ఆదాయం, సొంత ఇల్లు లేని వివరాలను సమగ్రంగా దర్యాప్తు చేసి నిజమైన నిరుపేదలకే ఇళ్లు కేటాయించాలని కోరారు. ఖానాపూర్ తీవ్ర కరువు ప్రాంతంగా మారడం వల్ల పేదలు కనీసం అద్దెలు కూడా చెల్లించలేని స్థితిలో ఉన్నారని, ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం నిరుపేదలను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్న, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సాధన కమిటీ కన్వీనర్ తోట రాధ, కో-కన్వీనర్ షేక్ గౌస్, నాయకులు మజ్జిత్, షాదుల్లా, లక్ష్మి, గీత, రుక్మ, కమల, గంగోత్రి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలి



నెన్నెల, నవంబర్ 2 (జనం సాక్షి) గంగారం, విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని నెన్నెల మండల కాంగ్రెస్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, గంగారం గ్రామ సర్పంచ్ జాడి రాజ్ కుమార్ ఆకాంక్షించారు. సోమవారం తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గంగారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు డ్రాయింగ్ పుస్తకాలు, నోట్‌బుక్స్‌తో పాటు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని, ఉపాధ్యాయులు అందించే విద్యాబోధన విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదులుగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అనంతరం తన బాల్య జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయిబాబా, శ్రీనివాస్, కార్యదర్శి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

లింగోజీ తండా ఎక్స్‌రోడ్‌లో వెలుగుల జిలుగులు

నూతన వీధి దీపాలను ప్రారంభించిన సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి

రాత్రివేళల్లో ప్రజలు, వాహనదారులకు తప్పిన చీకటి కష్టాలు



ఉట్నూర్ నవంబర్ 02(జనం సాక్షి):గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పంచాయతీ పాలకవర్గం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా లింగోజీ తండా గ్రామపంచాయతీ ఎక్స్‌రోడ్ గ్రామ పరిధిలో రాత్రివేళల్లో ప్రజలు, వాహనదారుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన వీధి దీపాలను సోమవారం గ్రామ సర్పంచ్ మాయ హరినాయక్, పంచాయతీ కార్యదర్శి రంజిత్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి సమయాల్లో రాకపోకలు సాగించే పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని పేర్కొన్నారు. ప్రజల భద్రత, గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యతా క్రమంలో నూతన వీధి దీపాలను బిగించినట్లు తెలిపారు. విద్యుత్ దీపాల ఏర్పాటుతో రహదారులు వెలుగులతో కళకళలాడుతున్నాయని, తద్వారా రాత్రివేళ రాకపోకలు మరింత సురక్షితంగా మారనున్నాయని కార్యదర్శి రంజిత్ వివరించారు. గ్రామంలో మిగిలిన సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరించి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద నాందేవ్ నాయక్, ఎస్టీ సెల్ జిపి అధ్యక్షులు జాదవ్ సాయికిరణ్ స్థానిక యువకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తండావాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన వీధి దీపాలు వెలగడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు స్వీకరించిన ఎంపీఓ సాయిరాం



కెరమెరి, నవంబర్ 2(జనంసాక్షి) కెరమెరి మండల ఎంపీఓ సాయిరాం సోమవారం ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో పలువురు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సాయిరాం మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు చిత్తశుద్ధితో పని చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

అటవీ శాఖ ఆధ్వర్యంలో నీటి వృధా పై చెన్నూరులో ర్యాలీ



చెన్నూర్ నవంబర్ 2(జనం సాక్షి)మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలో సోమవారం అటవీశాఖ ఆధ్వర్యంలో బ్రిక్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నూర్ రేంజ్ అధికారి బి. చంద్రమౌళి మాట్లాడుతూ.నీటిని పొదుపు చేద్దాం భవిష్యత్తును కాపాడుకుందాం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే ర్యాలీ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నీటి ప్రాముఖ్యత, నీటి వనరుల సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు చెప్పారు భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు .నీటిని కాపాడండి ప్రాణాలను రక్షించండి నీటి బొట్టు జీవనానికి మెట్టు నీరు ఉంటేనే భవిష్యత్తు ఉంటుంది నీటిని పొదుపు చేద్దాం ప్రకృతిని పరిరక్షిద్దాం' అనే నినాదాలతో ర్యాలీ కొనసాగింది ఈ కార్యక్రమంలో చెన్నూర్ ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ అధికారులు పి. ప్రభాకర్, జి. రమాదేవి, ఎ. విజయలక్ష్మి, సెక్షన్ అధికారులు ఎన్. రాజేష్, బదర్, అంజయ్య, బీట్ అధికారులు, వాచర్లు పాల్గొన్నారు

జిల్లాలో ఈ నెల 15వ తేదీ వరకు జనజాతి గౌరవ దివస్ వేడుకలు

జిల్లా కలెక్టర్ కె హరిత



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 02(జనంసాక్షి): జనజాతి గౌరవ దివస్ వేడుకలను పురస్కరించుకొని జిల్లాలో ఈ నెల 15వ తేదీ వరకు వివిధ అవగాహన, సాంస్కృతిక, విద్యా కార్యక్రమాలను నిర్వహించేందుకు జిల్లా స్థాయిలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అన్నారు సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గోడపత్రులను ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ గిరిజనుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, భారత స్వాతంత్ర్య పోరాటంలో గిరిజనుల పాత్రను ప్రజలకు తెలియజేయడంతో పాటు, భగవాన్ బిర్సా ముండా తదితర గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం, విద్యార్థులు, యువతలో గిరిజన వారసత్వంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 3న గిరిజనుల చరిత్ర, వారసత్వం, స్వాతంత్ర్య పోరాటంలోఅ వారి పాత్రపై పాఠశాలలు, కళాశాలలు, గిరిజన వసతి గృహాలలో అవగాహన కార్యక్రమాలు, 4వ తేదీన గిరిజన వారసత్వంపై చిత్రలేఖనం, నినాదాల పోటీలు, 5న వ్యాసరచన, కథారచన, కవితా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 6వ తేదీన గిరిజన సంప్రదాయ కళలు, చేతివృత్తులు, సంగీతం, నృత్యాలపై శిక్షణా శిబిరాలు, 7న గిరిజన కళలు, సంప్రదాయ చేతివృత్తులు, సంగీత వాయిద్యాలు విజ్ఞాన సంపదపై డాక్యుమెంటేషన్, ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. 9వ తేదీన గిరిజన స్వాతంత్ర్య సమరయోధులు, భాషలు, సంస్కృతి, వారసత్వంపై క్విజ్ పోటీలు, 10న గిరిజన విద్య, ఆరోగ్యం, పోషకాహారం, సంక్షేమ పథకాలపై గిరిజన గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు, 11న మొక్కలు నాటడం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 12వ తేదీన గిరిజన రంగాలలో విశేష ప్రతిభ కనబరిచిన ప్రముఖులు, విద్యావేత్తలు, కళాకారులు, సమాజానికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తులకు సన్మానం, 13న గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ నృత్యాలు, జానపద సంగీతం, నాటకాలు, వీధి నాటకాలు, 14న గిరిజన వారసత్వం, ఫొటో ప్రదర్శనలు, సంప్రదాయ చేతివృత్తుల ప్రదర్శనలు, వివిధ పోటీలలో విజేతల ప్రతిభా ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 15వ తేదీన జనజాతి గౌరవ దివస్ సందర్భంగా భగవాన్ బిర్సా ముండా, ఇతర గిరిజన స్వాతంత్ర్య సమరయోధులకు పుష్పాంజలి ఘటించడం, స్మారక కార్యక్రమాలు, గిరిజన సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలను రాష్ట్రస్థాయి వేదికతో పాటు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థలు, పాఠశాలలు, గిరిజన వసతి గృహాలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని సంబంధిత శాఖల అధికారులు, విద్యాసంస్థలు, గిరిజన సంఘాలు, ప్రజాప్రతినిధులు, యువత, ప్రజలు ఈ కార్యక్రమాలలో భాగస్వాములై జనజాతి గౌరవ దివస్ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

మాదకద్రవ్యాల నియంత్రణకు జిల్లావ్యాప్తంగా ఎన్‌డీపీఎస్ స్పెషల్ డ్రైవ్

జిల్లావ్యాప్తంగా ఆదివారం అర్ధరాత్రి 128 మంది అనుమానితులు,

మాదకద్రవ్యాల వినియోగాన్ని గుర్తించేందుకు డ్రగ్ టెస్టింగ్ కిట్లను ఉపయోగించి తనిఖీలు

అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు,వినియోగంపై నిరంతర నిఘా జిల్లా ఎస్పీ నితికా పంత్







కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 02 (జనంసాక్షి): జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ డీఎస్పీ బి.అశోక్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి జిల్లావ్యాప్తంగా పోలీసు అధికారులు,సిబ్బంది ప్రత్యేక ఎన్‌డీపీఎస్ (ఎన్ డీ పి ఎస్) డ్రైవ్ నిర్వహించారు. జిల్లాలో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా,నిల్వ, విక్రయాలు,వినియోగాన్ని అరికట్టడంతో పాటు మాదకద్రవ్యాల వినియోగదారులను గుర్తించే లక్ష్యంతో ఆసిఫాబాద్,కాగజ్‌నగర్ పోలీస్ సబ్ డివిజన్ల పరిధిలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఆదివారం అర్ధరాత్రి సమయంలో ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా మొత్తం 128 మందిని తనిఖీ చేశారు. వీరిలో అనుమానితులు,గతంలో మాదకద్రవ్యాల వినియోగం, సరఫరా తదితర సంబంధిత కార్యకలాపాల్లో పాల్గొన్న వ్యక్తులు, రౌడీషీటర్లు ఉన్నారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని గుర్తించేందుకు డ్రగ్ టెస్టింగ్ కిట్లను ఉపయోగించి తనిఖీలు చేశారు. మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లాలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక నిఘా, ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని,మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల రహిత జిల్లానే లక్ష్యం యువత భవిష్యత్తే మా బాధ్యత అనేవిదంగా ముందుకు సాగుతాం అన్నారు.

ప్రభుత్వ భూములను పరిరక్షించాలి: సిపిఐ జఫర్గడ్ మండల బాధ్యుడు వడ్లకొండ సుధాకర్



స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 02 (జనం సాక్షి) : రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములను పరిరక్షించాలని సిపిఐ జఫర్గడ్ మండల జోన్ బాధ్యుడు వడ్లకొండ సుధాకర్ డిమాండ్ చేశారు. సోమవారం స్టేషన్ఘన్పూర్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసులో ప్రజావాణి కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవోకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ మండలంలోని సర్వే నెంబర్ 10లో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతోందని కొన్ని నెలలుగా పార్టీ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ మండల రెవెన్యూ అధికారు లు సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమని బోర్డు పెట్టాలని కోరినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించ డం బాధాకరమన్నారు. షాపెల్లి రెవిన్యూ పరిధిలో ని సర్వేనెంబర్ 135 ఈనామ్ భూమి సర్వేనెంబ ర్ 54లో ప్రభుత్వ భూములు ఆక్రమించబడ్డాయ ని ఆరోపణ వస్తున్నప్పటికీ నామమాత్ర పరిశీలన చేసి వదిలేయడం సరిఅయింది కాదన్నారు. ఇప్ప టికైనా ఉన్నతాధికారులు స్పందించి మండల పరిధిలోని ప్రభుత్వ భూములను కాపాడేందుకు తాగిన చొరవ చూపాలన్నారు. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో మండలనాయకులు ఎండి యాకుభ్ పాషా, వేల్పుల పెద్ద రాములు, అన్నెపు అజయ్, ఎండి నూర్జిస, అన్నపు విష్ణు,శోభ, మంద బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

గిరిజన దర్బార్‌లో ప్రజల సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలి

వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖలకు ఫార్వర్డ్.

పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచన: ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో




ఏటూరునాగారం, నవంబర్ 02(జనంసాక్షి). గిరిజన ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల ద్వారా చర్యలు చేపట్టే ఉద్దేశంతో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ దరఖాస్తులను పరిశీలించిన ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో, సంబంధిత శాఖల అధికారులకు ఫార్వర్డ్ చేసి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ దర్బార్‌లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలకు సంబంధించిన సమస్యలపై దరఖాస్తులు అందాయి. వీటిని ఎంపీడీఓ కార్యాలయానికి, ముఖ్యంగా వెంకటాపురం ఎంపీడీఓకు ఫార్వర్డ్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే టిఆర్ఎఫ్ కు సంబంధించిన దరఖాస్తును డిప్యూటీ డిఎం ఎహెచ్ఓ కు పంపించారు. కాంటింజెంట్ వర్కర్ల పెండింగ్ వేతనాల సమస్యపై వచ్చిన దరఖాస్తును కూడా డిప్యూటీ డిఎంఎహెచ్ఓ కు ఫార్వర్డ్ చేశారు. గోవిందరావుపేట మండలం దుంపెల్లి గ్రామంలోని జడ్పీ హెచ్ఎస్ ప్రాథమిక పాఠశాలలో నిర్మించిన టాయిలెట్లు, కిచెన్ షెడ్‌కు సంబంధించిన బిల్లుల చెల్లింపు సమస్యపై వచ్చిన దరఖాస్తును ఈఈ, ట్రైబల్ వెల్ఫేర్‌కు పంపించారు. గతంలో జారీ చేసిన మెమో పోయినందున కొత్త మెమో జారీ చేయాలని కోరుతూ వచ్చిన దరఖాస్తును టీటీడీఓ, వరంగల్‌కు ఫార్వర్డ్ చేశారు. ఆర్ఓఎఫ్ఆర్ కు సంబంధించిన సమస్యపై వచ్చిన దరఖాస్తును ఖానాజ, ట్రైబల్ వెల్ఫేర్‌కు పంపించగా, భూ సంబంధిత సమస్యపై వచ్చిన మరో దరఖాస్తును కూడా సంబంధిత ఎస్ డి సి కు ఫార్వర్డ్ చేశారు. డిప్యూటేషన్‌కు సంబంధించిన దరఖాస్తును డిడి, ట్రైబల్ వెల్ఫేర్‌కు పంపించారు. అలాగే బాలాజీనగర్ గ్రామంలో అజ్మీరా వీరన్న పొలం వరకు మట్టి రోడ్డు నిర్మాణం, మురం మంజూరు చేయాలని కోరుతూ వచ్చిన దరఖాస్తును ఈఈ, ట్రైబల్ వెల్ఫేర్‌కు ఫార్వర్డ్ చేశారు. అదేవిధంగా 1500 మీటర్ల సీసీ డ్రైనేజీ నిర్మాణానికి సంబంధించిన దరఖాస్తును కూడా సంబంధిత అధికారికి పంపించారు. సంద్రగూడెం నుంచి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వరకు, బాలాజీనగర్ క్రాస్ వరకు మట్టి రోడ్డు నిర్మాణం, మురం మంజూరు చేయాలని కోరుతూ వచ్చిన దరఖాస్తును కూడా ఈఈ , ట్రైబల్ వెల్ఫేర్‌కు ఫార్వర్డ్ చేశారు.

ప్రజల నుంచి అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, సమస్యల పరిష్కారానికి నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని పీఓ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ప్రతాప్, ఏఓ అనిల్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ డి. జనార్ధన్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ ప్రవీనతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు 2026--27 విద్యా సంవత్సరానికి 21 రకాల సదుపాయాల సరఫరాను త్వరితగతిన పూర్తి చేయాలి

ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో. 2027--28 విద్యా సంవత్సరానికి ముందస్తు ఇండెంట్ సిద్ధం చేయాలి

ఎన్ఏసిఓఎఫ్ ద్వారా ఆహార సరఫరా స్థితిగతులపై సమీక్ష



ఏటూరునాగారం, నవంబర్ 02(జనంసాక్షి). గిరిజన సంక్షేమ శాఖ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు, ఆహార సరఫరా, రాబోయే విద్యా సంవత్సరానికి సంబంధించిన ముందస్తు ఏర్పాట్లపై గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా సోమవారం ఐటీడీఏ ఏటూరునాగారం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధానంగా మూడు అంశాలపై సమీక్ష నిర్వహించారు. 2026--27 విద్యా సంవత్సరానికి విద్యార్థులకు అందించాల్సిన 21 రకాల సదుపాయాల సరఫరా స్థితిగతులు, 2027--28 విద్యా సంవత్సరానికి అవసరమైన వస్తువుల ఇండెంట్ సిద్ధం చేయడం, ఎన్ఏసిఓఎఫ్ ద్వారా సరఫరా చేస్తున్న ఆహార పదార్థాల సరఫరా స్థితిగతులను సమీక్షించారు. 2026--27 విద్యా సంవత్సరానికి విద్యార్థులకు అందించాల్సిన 21 రకాల వస్తువుల సరఫరాలో పురోగతి, ఇంకా పెండింగ్‌లో ఉన్న అంశాల వివరాలను పరిశీలించి, అర్హులైన ప్రతి విద్యార్థికి అన్ని సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే 2027--28 విద్యా సంవత్సరానికి అవసరమైన వస్తువుల వివరాలను ముందుగానే సేకరించి, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరైన ఇండెంట్ సిద్ధం చేయాలని తెలిపారు. ఎన్ఏసిఓఎఫ్ ద్వారా విద్యాసంస్థలకు అందుతున్న ఆహార సరఫరా వివరాలు, సరఫరాలో ఎదురవుతున్న సమస్యలు, పెండింగ్ అంశాలపై కూడా సమీక్షించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డైరెక్టర్ సంతోష్ బిఎఐఎఎస్ ఇచ్చిన సూచనల మేరకు సంబంధిత అధికారులు విద్యాసంస్థల వారీగా వివరాలను సిద్ధం చేసి, విద్యార్థులకు సదుపాయాలు, నాణ్యమైన ఆహార సరఫరా సకాలంలో అందేలా సమన్వయంతో పనిచేయాలి. ఈ సమావేశంలో ఐటీడీఏ ఏటూరునాగారం పరిధిలోని సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

మహిళా సర్పంచులకు మూడు రోజుల శిక్షణ





ఉమ్మడి రేగొండ నుంచి ఇద్దరు మహిళా ప్రజాప్రతినిధుల హాజరు

రేగొండ,నవంబర్ 02(జనం సాక్షి): పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళా ప్రజాప్రతినిధులకు సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ), గ్రామసభల సామర్థ్య పెంపు అంశాలపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం హైదరాబాద్లో నిర్వహిస్తున్నారు. నవంబర్ 2 నుంచి 4వ తేదీ వరకు డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎం.సి.ఆర్. హెచ్.ఆర్.డి.ఐ.)లో ఈ శిక్షణ తరగతులు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి జిల్లా నుంచి ఇద్దరు మహిళా సర్పంచులు హాజరయ్యారు. గోరికొత్తపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు, నిజాంపల్లి గ్రామ సర్పంచ్ నాండ్రే సునీత రవీందర్, రేగొండ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు, రేగొండ సర్పంచ్ వారణాసి మౌనిక అంజి శిక్షణలో పాల్గొంటున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో సమాచార హక్కు చట్టంపై అవగాహన, గ్రామసభల నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారంలో సర్పంచుల పాత్ర, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పన వంటి అంశాలపై నిపుణులు శిక్షణ ఇవ్వనున్నారు. గ్రామస్థాయిలో పాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణ దోహదపడనుంది.

చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి మృతి



పెద్దవంగర నవంబర్ 02(జనం సాక్షి) చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి మృతి సంఘటన చోటు చేసుకుంది మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం ఎస్సై ప్రమోద్ కుమార్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం వడ్డకొత్తపల్లి గ్రామానికి చెందిన పాక లింగయ్య, తండ్రి కొమురయ్య, తన తండ్రి కొమురయ్య 27.10.2026 నుంచి కనపడకుంటే , వాళ్ళ గ్రామం మరియు చుట్టుపక్కల గ్రామాలు బంధువుల ఇంట్లో వెతికిన ఆదివారం రోజున మిస్సింగ్ దరఖాస్తు ఇచ్చారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా, ఈ నెల సోమవారం రోజున వడ్డకొత్తపల్లి గ్రామంలో యాదవ్ కాలనీలో సమీపంలో ఉన్న చెట్ల మధ్యలో దుర్వాసన వస్తుండడంతో చుట్టుపక్కల వాళ్ళు గమనించి పాక కొమురయ్య(70), చెట్టుకు ఉరేసుకొని చనిపోయినట్లు నిర్ధారించరు. మృతుని శవం పై పంచనామా జరిపి, శవం కుళ్ళిపోయిన స్థితిలో ఉండడం వల్ల డాక్టర్ను సంఘటన స్థలానికి పిలిపించి, పోస్టుమార్టం చేసి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు ఎస్ఐ ప్రమోద్ కుమార్ గౌడ్ తెలిపారు.

హెల్ప్‌డెస్క్ సేవలు వినియోగించుకోవాలి:తహసిల్దార్ గిరిబాబు



వెంకటాపూర్(రామప్ప), నవంబర్ 02(జనం సాక్షి):- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో పేర్ల నమోదుకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వం కోసం హెల్ప్‌డెస్క్ సేవలను వినియోగించుకోవాలని తహసిల్దార్ గిరిబాబు సూచించారు.సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్ల జాబితా తయారీకి సంబంధించి ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ గిరిబాబు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దరఖాస్తు విధానం, ఓటర్ల జాబితాకు సంబంధించిన వివరాలను తెలుసుకోవడంతో పాటు నమోదు ప్రక్రియపై సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రులు అవసరమైన వివరాలను తెలుసుకొని, నిర్ణీత నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, సీనియర్ అసిస్టెంట్ రవీందర్, జూనియర్ అసిస్టెంట్ సర్జన్, జి పి ఓ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి సి డబ్ల్యూ ఎస్ ఎన్ విద్యార్థుల క్రీడా పోటీలు విజయవంతం



పెద్దవంగర నవంబర్ 02(జనం సాక్షి) విద్యతో పాటు క్రీడల్లో విద్యార్థులు పాల్గొనాలని ఎంఈఓ శ్రీనివాస్ అన్నారు సోమవారం మండల కేంద్రంలో సిడబ్ల్యూ ఎస్ స్పెషల్ నిడ్స్ కోసం మండల స్థాయి క్రీడా పోటీలను స్థానిక ఎంపీపీస్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీశ్రీనివాస్, మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉంటుందని, వారి ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యం, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం అందించాలని, ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు.ఈ క్రీడా పోటీలను స్పెషల్ ఎడ్యుకేటర్ అనూష సమన్వయంతో నిర్వహించారు. విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విజేతలకు ఎం ఈ ఓ శ్రీనివాస్,చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కళాధర్, ప్రధానోపాధ్యాయులు, సత్యనారాయణ, దేవదాస్,బాబు రావు, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

దేవతల భేటీ కోసం ప్రత్యేక పూజలు



బజార్హత్నూర్ (జనం సాక్షి):- ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలంలోని అనంతపూర్ గ్రామస్తులు తమ సంప్రదాయ లను ఆచారాలను కొనసాగిస్తూ ఏత్మ సార్ దేవత భేటీ కోసం 120 కిలోమీటర్లు ప్రయాణించారు. అదేవిదంగా దండేపల్లి మండలంలోని పద్మల్పూరి కాకో ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు వండి దేవుని కి సమర్పించారు. అలాగే గుస్సాడీ వేషధారణలో సంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు. అనంతరం దేవతల భేటీ కార్యక్రమాన్ని పూర్తి చేసుకుని గ్రామానికి తిరుగు ప్రయాణమయ్యారు.

భవిత కేంద్రాల ద్వారా నాణ్యమైన విద్యతో

భవిష్యత్ పునాదులు వేసుకోవాలి..

జిల్లాలో 18 మంది ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు, 17 మంది ఐఈఆర్‌పీలు, ముగ్గురు ఫిజియోథెరపిస్టులు సేవలందిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి సామర్థ్యం, అవసరాలను బట్టి వ్యక్తిగత విద్యా ప్రణాళిక రూపొందించి చదవడం, రాయడం, అక్షరాలు, సంఖ్యలు, ప్రాథమిక గణిత నైపుణ్యాల్లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామన్నారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు భవిత కేంద్రాల్లో ప్రత్యేక విద్యా శిక్షణ అందిస్తామని, తీవ్రమైన లేదా బహుళ వైకల్యాల కారణంగా పాఠశాలకు హాజరుకాలేని పిల్లలకు ఇంటి వద్దనే విద్య, అభివృద్ధికి సంబంధించిన శిక్షణ అందించేలా ప్రత్యేక ఉపాధ్యాయులు మార్గదర్శనం చేస్తారని వివరించారు.విద్యార్థులకు అవసరమైన వీల్‌చైర్లు, ట్రైసైకిళ్లు, వాకింగ్ ఎయిడ్స్, వినికిడి పరికరాలు తదితర సహాయక పరికరాలను గుర్తించి అందించేందుకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో వారానికి రెండుసార్లు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఫిజియోథెరపీ సేవలు అందించేందుకు శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. పిల్లల శారీరక సామర్థ్యం, కదలికలు, మోటార్ నైపుణ్యాల అభివృద్ధికి అవసరమైన వ్యాయామాలు, శిక్షణతో పాటు తల్లిదండ్రులకు ఇంటి వద్ద చేయాల్సిన వ్యాయామాలపై సూచనలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ సంతోష్ ప్రదర్శించిన నృత్యం ఆకట్టుకోగా, దివ్య బృందం పాటలు ఆలపించింది. కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ డాక్టర్ బరుపాటి గోపి దివ్యాంగులకు సంబంధించిన వివిధ సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజారెడ్డి, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ మహేష్ నాయక్, డీసీసీబీ సెక్రటరీ కృష్ణమూర్తి, ప్లానింగ్ కోఆర్డినేటర్ విజయ్ కుమార్, ఏఎస్ఓ వేణుగోపాల్, జిల్లా సైన్స్ అధికారి సురేష్ బాబు, శ్రవణ్ కుమార్, కన్వీనర్లు బి. నరసింహారావు, వి. రామకృష్ణారెడ్డి, బి. ప్రసాద్, కో-కన్వీనర్లు కృష్ణారెడ్డి, పిన్నింటి బాలాజీరావు, అనుపమ, పరమేశ్వర్, రిసోర్స్ పర్సన్లు అనిల్ కృపాకర్, నరసింహస్వామి, శ్రీనివాస్, ప్రియాంక, మహేందర్, వరలక్ష్మి, వివిధ మండలాల ఎంఈఓలు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజావాణి అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలి

- ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్

హనుమకొండ ప్రతినిధి (జనంసాక్షి) : ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని త్వరగా పరిష్కరించాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ తో పాటు హనుమకొండ, పరకాల ఆర్డీవో కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించిన ఈనాటి ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి 232 అర్జీలు అందాయి.ఇందులో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో 116 అర్జీలు అందగా, ఆర్డీవో కార్యాలయాల్లో 21, ఎంపీడీవో కార్యాలయాల్లో 95 అర్జీలను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, డి ఆర్ డి ఓ మేన శ్రీను, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



పనిచేయని మున్సిపాలిటీ లాగిన్స్

నర్సంపేట నవంబర్ 2 (జనం సాక్షి) : నర్సంపేట పురపాలక సంఘంలో మున్సిపల్ కమిషనర్ డిజిటల్ లాగిన్స్ పని చేయకపోవడం వలన జనన మరణ ధ్రువీకరణ పత్రములు, ఇంటి నెంబర్ల డి.ఎం.డి అప్రూవల్ అప్పడం లేదని బి ఆర్ఎస్ నాయకుడు ప్రవీణు మాదాసి . కందికొండ శ్రీనివాసు. సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు వారు పేర్కొన్నారు.

ఇసుక, మొరం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

సారంగాపూర్, నవంబర్ 2 (జనం సాక్షి) : మండల పరిధిలో ఇసుక, మొరం అక్రమ రవాణాను అరికట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సారంగాపూర్ తహసీల్దార్ బి. విజయ్ కాంత్ రావు ఆదేశించారు. సారంగాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పాలన అధికారులు (జిపిఓలు), గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండల పరిధిలోని ఏ గ్రామంలోనైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక, మొరం తరలించినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు భారీ జరిమానాలు విధించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక, మొరం తరలించడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడమే కాకుండా సహజ వనరులకు కూడా నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై అధికారులు నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. అక్రమ ఇసుక, మొరం రవాణా జరుగకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

హైడ్రాలిక్ లిఫ్టర్‌తో కూడిన 3 ఎంటి పికప్ వ్యాన్ ప్రారంభం

- విద్యుత్ అంతరాయాల నివారణకు 300 కేజీల సామర్థ్యం

ములుగు ప్రతినిధి, నవంబర్ 02(జనంసాక్షి) : జిల్లాలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తగ్గించి, వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలనే లక్ష్యంతో 300 కేజీల సామర్థ్యం కలిగిన హైడ్రాలిక్ లిఫ్టర్‌తో కూడిన 3 ఎంటి పికప్ వ్యాన్ ను విద్యుత్ శాఖ అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ వాహనానికి అమర్చిన హైడ్రాలిక్ లిఫ్టర్ 300 కేజీల బరువును మోసే సామర్థ్యంతో పాటు, భూమి మట్టం నుంచి 10 మీటర్లకు పైగా ఎత్తులో ఉన్న విద్యుత్ లైన్లు, స్తంభాల వద్ద మరమ్మతు పనులు నిర్వహించడానికి అనువుగా ఉంటుంది. ఈ వాహనాన్ని ములుగు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్) బి భిక్షపతి ప్రారంభించగా, ఈ కార్యక్రమంలో డీఈటీ మరియు ఇన్‌చార్జి డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్)కె రాజు, ఏఈడీఈ ములుగు.ఎన్ వేణుగోపాల్, ఏఈ రవి, సబ్ ఇంజినీర్లు, ఓ అండ్ ఎం సిబ్బంది మరియు ములుగు డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు. గతంలో ఎత్తైన ప్రదేశాల్లో విద్యుత్ మరమ్మతు పనులు నిర్వహించడానికి ఎక్కువ



సమయం మరియు శ్రమ అవసరమయ్యేవి. ప్రస్తుతం ఈ హైడ్రాలిక్ లిఫ్టర్ వాహనం అందుబాటులోకి రావడంతో మరమ్మతు పనులను మరింత వేగంగా, సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు సిబ్బంది భద్రతకు కూడా ప్రాధాన్యత కల్పించవచ్చు. ఈ వాహనం అందుబాటులోకి రావడం ద్వారా విద్యుత్ అంతరాయాల వ్యవధిని తగ్గించడం, బ్రేక్‌డౌన్లను త్వరితగతిన పరిష్కరించడం, వినియోగదారుల ఫిర్యాదులకు సత్వర స్పందన అందించడం మరియు ములుగు జిల్లాలో విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత పటిష్టం చేయడం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు.

బీపీసీఎల్ ప్లాంట్ నిర్మాణ సన్నాహాలు తక్షణమే ఉపసంహరించుకోవాలి

- డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్

ఎల్కతుర్తి (జనంసాక్షి) : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిలో బీపీసీఎల్ (భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్) బాట్లింగ్ ప్లాంట్ నిర్మాణానికి అధికారులు చేస్తున్న సన్నాహాలను తక్షణమే విరమించుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్పిఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ దండేపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 439లో మొత్తం 170 ఎకరాల 27 గుంటల ప్రభుత్వ భూమి ఉందని, 1992లో ఈ భూమిని 299 మంది నిరుపేదలకు పంపిణీ చేశారని అనిల్ కుమార్ తెలిపారు. భూమిలేని పేద కుటుంబాలకు జీవనాధారంగా ఉండాల్సిన ఈ భూమిపై ఇప్పుడు బీపీసీఎల్ బాట్లింగ్ ప్లాంట్ నిర్మాణానికి సన్నాహాలు చేయడం ఆందోళన కలిగిస్తోందన్నారు. భూమిలేని పేదలకు పంపిణీ చేసిన భూములను వారి నుంచి దూరం చేసే చర్యలకు ప్రభుత్వం పాల్పడకూడదని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి పేరుతో పేదల జీవనాధారాన్ని దెబ్బతీసే



చర్యలను అనుమతించరాదని స్పష్టం చేశారు. ప్రస్తుతం భూమిని సాగు చేసుకుంటున్న వారిని గుర్తించి, అర్హులైన సాగుదారులకు చట్టబద్ధమైన స్వాధీన హక్కులు కల్పించాలని కోరారు. భూముల స్థితిగతులు, లబ్ధిదారుల హక్కులపై సమగ్ర విచారణ జరిపిన తర్వాతే ప్రభుత్వం ఏ నిర్ణయమైనా తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వం ఈ అంశంపై తక్షణమే స్పందించి బీపీసీఎల్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించిన సన్నాహాలను నిలిపివేయాలని, భూమి లబ్ధిదారులు మరియు ప్రస్తుత సాగుదారుల హక్కులకు రక్షణ కల్పించాలని మారుపాక అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కామెర లక్ష్మణ్, డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి నిమ్మల మనోహర్, బి కె యం యు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి గడ్డం రాజనర్సు, రేణిగుంట్ల సాంబయ్య, గడ్డం సంధ్య, జాజాల సరోజన, జన్ను లింగయ్య, మారుపాక సంపత్, గడ్డం పూల, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం వద్దు..

కలెక్టర్ రాహుల్ శర్మ..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీలో నిర్వహించిన ప్రజావాణిలో 78 అర్జీలు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి అర్జీని సంబంధిత శాఖలకు ఎండార్స్ చేస్తామని, వారంలోగా పరిష్కరించి వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్ఓ వసంత కుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు కీర్తన



పాలకుర్తి, నవంబరు 02(జనంసాక్షి) : పాలకుర్తి జెడ్పీఉన్నత పాఠశాల విద్యార్థిని జీడి కీర్తన రాష్ట్రస్థాయి అస్మిత రగ్బీ పోటీలకు ఎంపికైందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో శోభారాణి మాట్లాడుతూ జనగామ జిల్లా కేంద్రంలో గత నెలలో అసోసియేషన్ ఆధ్వర్యంలో రగ్బీ పోటీలలో పాల్గొని కీర్తన మంచి ప్రతిభ కనబరిచింది. పాలకుర్తి జెడ్పీఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న కీర్తన రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైంది. ఈ నెలలో 4, 5 తేదీల్లో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓక్స్‌న్ యూనివర్సిటీలో నిర్వహించే రగ్బీ రాష్ట్రస్థాయి పోటీల్లో కీర్తన పాల్గొంటుందని తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన కీర్తనను ఆ పాఠశాల ఉపాధ్యాయురాలు రమేష్. బలరామ్, అశోక్, పీడీ మామిండ్ల సోంమల్లు, రగ్బీ అసోసియేషన్ జిల్లా సెక్రటరి బాలబోయిన సందీప్ అభినందించారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

● జిల్లా కలెక్టర్ కె.హరిత

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 02(జనంసాక్షి): ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం. డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చింతల మానేపల్లి మండలం డబ్బా గ్రామానికి చెందిన జుమ్మిడి రవీంద్ర ప్రకాష్ తన తండ్రి పేరిట గల పట్టా భూమిని తమకు తెలియకుండా ఇతరులు పట్టా మార్పు చేసుకున్నారని, ఈ విషయమై విచారించి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం నంబాల గ్రామానికి చెందిన రత్నం శాంత తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రెబ్బెన మండలం రాంపూర్ గ్రామానికి



చెందిన డోంగ్రే రాజేంద్రప్రసాద్ తన పట్టా భూమి భూభారతిలో "మిస్సింగ్" అని వస్తున్నందున, సవరించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్ టి మండల కేంద్రానికి చెందిన షఫీ ముబారక్ తన మైనారిటీ గురుకులంలో డిప్యూటీ వార్డెన్ పోస్ట్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ పట్టణం పోచమ్మ బస్తీకి చెందిన దుర్గం మొండి తన భూమిలో ఇతరులు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్నారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం రాస్పెల్లి గ్రామానికి చెందిన ప్రజలు తమ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందు ఉన్న రోడ్డుకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. సిర్పూర్ యు మండల కేంద్రానికి చెందిన చిట్యాల రాజమణి తనకు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో వాచ్ మెన్ పోస్టు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం చింతగూడ గ్రామానికి చెందిన యముల మల్లయ్య తనకు దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.



పెండల్‌దరి గ్రామాన్ని సందర్శించిన తహసిల్దార్

సారంగాపూర్, నవంబర్ 2 (జనం సాక్షి) : సారంగాపూర్ మండలంలోని పెండల్ దరి గ్రామంలో సోమవారం తహసీల్దార్ విజయ్ కాంత్ రావ్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో కొనసాగుతున్న కార్యకలాపాలు, చిన్నారులకు అందిస్తున్న సేవలు, ప్రభుత్వ పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, తాగునీటి సౌకర్యం, పరిసరాల పరిశుభ్రత, పిల్లల హాజరు, కేంద్రం నిర్వహణ తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెండల్ దరి సేకు బాయి, అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

● మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి 925 కోట్లు నిధులు మంజూరు

● మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు

మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 2 (జనంసాక్షి) : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం 925 కోట్లు కేటాయించిన సందర్భంగా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగరరావు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సోమవారం నాడు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ 925 కొట్లు రూపాయల నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డికి మంచిర్యాల నియోజకవర్గ ప్రజలందరి తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.. అనంతరం నాయకులతో, కార్యకర్తలతో కలిసి ఐబీ చౌరస్తా నుంచి వీ కన్వెన్షన్ హాల్ వరకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు , మాజీ డీసీసీ అధ్యక్షురాలు సురేఖమ్మ పాదయాత్ర చేశారు. ఎం కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రేమ సాగర్ రావు మాట్లాడుతూ... ఎల్లంపల్లి, కడెం ప్రాజెక్టులోకి ఈ మధ్య కురిసిన అకాల వర్షాలతో వరదనీరు చేరిందన్నారు. తాగునీరుకు సరిపడా ఉన్నాయని



తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గంలో కరవు పరిస్థితులు లేవని తెలిపారు. నీళ్ల కరవు ఉన్నందున రైతులందరూ రెండవ పంటలు వేయవద్దని అలాగే నీటిని వృథా చేయొద్దని కోరారు. కడెం డిస్ట్రి బ్యూటరీ కెనాల్ లు పగుళ్లు తేలినందున 42 వ డిస్ట్రిబ్యూటరీ వరకు నీళ్లు రావడం లేదని తెలిపారు. సమావేశంలో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ కొక్కిరాల సురేఖ , టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, మంచిర్యాల జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు పూదరి తిరుపతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జాలే రాయలింగు,మంచిర్యాల పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గజ్జల హేమలత, కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

మరణంలోనూ మరో ఇద్దరికి చూపునిచ్చిన మాతృమూర్తి

కాసిపేట నవంబర్ 2 (జనం సాక్షి) : కాసిపేట మండలం దేవాపూర్ గ్రామానికి చెందిన ఆడెపు వజ్రమ్మ వయస్సు 65 సంవత్సరాలు అనారోగ్యంతో మరణించగా నేత్రదాత బంధువులు ఆడెపు వెంకన్న, ఆడెపు గణేష్ మరియు జనహిత సేవా సమితి ప్రచార కార్యదర్శి నేత్రదాన కమిటీ బాద్యులు డోలి సుకుమార్ వారి కుటుంబ సభ్యులకు నేత్రదానం గురించి వివరించగా పుట్టెడు దుఃఖంలో ఉండి నేత్రదానం ద్వారా ఇద్దరు జీవితాల్లో వెలుగులు నింపాలని భావించి నేత్రదానం చేయడానికి ముందుకు రావడంతో రాఎ . ప్రసాద్ ఐ బ్యాంకు టెక్నీషియన్ ప్రదీప్ నేత్రదానం లో భాగంగా కార్నియా స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ ఆడెపు వజ్రమ్మ గారి మృతి బాధాకరమని పుట్టెడు దుఃఖంలో ఉన్న వారి కుటుంబ సభ్యులు భర్త ఆడెపు ఉప్పలయ్య, కుమారులు ఆడెపు రాజు, రాయమల్లు, కుమార్తె రజిత కోడళ్ళు, అల్లుడు, మనుమలు, మనుమరాండ్లు నేత్ర దానం ద్వారా ఇద్దరి అందులకి చూపునివ్వాలని నేత్ర దానానికి



ముందుకు రావడం అభినందనీయం అని వీరి స్ఫూర్తితో దేవాపూర్ ప్రాంతంలో ప్రజలందరూ మరణానంతరం నేత్ర అవయవ దానానికి ముందుకు రావాలని అన్నారు. జనహిత సేవా సమితి ద్వారా ఇది 26 వ నేత్రధాన కార్యక్రమం అని కే.శే. ఆడెపు వజ్రమ్మ గారి కుటుంబ సభ్యుల స్ఫూర్తితో ప్రజలందరు మరణించిన తరువాత నేత్ర, అవయవ,శరీరాలు కాల్చి బూడిద అయి వృధా కాకుండా దానం చేసి సమాజానికి ఉపయోగపడాలని నేత్రదానం చేసినపుడు మరణించిన తరువాత ఎనిమిది గంటల లోపు మరణించిన వ్యక్తి యొక్క కంటి భాగం లోని కార్నియా పొరని మాత్రమే సేకరిస్తారని నేత్ర దానం ద్వారా ఇద్దరు అందులకి చూపు ప్రసాదించి వారి ద్వారా మరణించిన ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వ్యక్తి బ్రెయిన్ డెడ్ అయినప్పుడు వారి అవయవాలు దానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో అవయవాలు అవసరం ఉన్న ఆరుగురి ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని అలాగే శరీర దానం ద్వారా పార్థివ దేహాన్ని వైద్య కళాశాల కి అందించి కొన్ని వేల మంది వైద్య విద్యార్థుల బోధనకు ఉపయోగపడి ప్రజల వైద్య చికిత్స కి ఉపయోగపడే అవకాశం ఉందని ప్రజలందరూ అపోహలు వీడి నేత్ర, అవయవ, శరీర దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ నేత్రధాన కార్యక్రమం కొరకు సహకారం అందించిన నేత్రదాత కుటుంబ సభ్యులు మరియు ఆడెపు వెంకన్న , ఆడెపు గణేష్ జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రచార కార్యదర్శి నేత్రదాన కమిటీ బాద్యులు డోలి సుకుమార్, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ లకు కృతజ్ఞతలు తెలిపారు .నేత్రదానం అనంతరం కుటుంబ సభ్యులకు ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకు వారి సర్టిఫికెట్ అందజేశారు

గ్రీవెన్స్ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించండి



వరంగల్ ఎంజీఎం, నవంబర్ 2 (జనంసాక్షి): గ్రీవెన్స్ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించారు.సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదుల సంబంధ దరఖాస్తులను స్వీకరించి ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య స్వభావానికి అనుగుణంగా ఆయా విభాగాలకు బదలాయించారు. గ్రీవెన్స్ దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యాన్ని, జాప్యాన్ని సహించేది లేదని అధికారులకు సూచించారు. నిర్దేశిత గడువులోగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. గత వారం ప్రజావాణిలో స్వీకరించిన వినతుల పరిష్కార స్థితిగతులను కమిషనర్ విభాగాల వారీగా సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను తక్షణమే పరిష్కరించడంతో పాటు, తీసుకున్న చర్యలను సంబంధిత ఫిర్యాదుదారులకు తెలియజేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో అనవసర జాప్యం జరిగితే సంబంధిత అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని,ప్రజలకు అందించే ప్రతి పౌర సేవలో పారదర్శకత, జవాబుదారీతనం, వేగం ఉండాలని కమిషనర్ పేర్కొన్నారు. నీటి సరఫరా1 మొత్తంగా 116 దరఖాస్తులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి అదనపు కమిషనర్ సమ్మయ్య, సూపరింటెండింగ్ ఇంజినీర్ రాజ్‌కుమార్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్,ముఖ్య హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, సెక్రటరీ అనిల్‌బాబు, పన్నుల అధికారి రామకృష్ణ అన్ని విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

వైన్ షాపులపై చర్యలు తీసుకోవాలి

● టేకుమట్ల సర్పంచుల పోరం మండల అధ్యక్షుడు కుర్రి మల్లయ్య యాదవ్



టేకుమట్ల నవంబర్ 02 (జనంసాక్షి) : టేకుమట్ల మండల సర్పంచులు అందరూ కలెక్టర్ కు టేకుమట్ల మండల కేంద్రంలో ఉన్న రెండు వైన్ షాపులు రాజరాజేశ్వర వైన్ షాప్ పార్మ్ లేని వైన్ షాపులు రెండు సిండికేట్ అయి ఒకటి హోల్ సేల్ ధరలకు అమ్ముకుంటూ మరొకటి రిటైల్ షాపు రిటైల్ రిటైల్ గా అమ్ముకుంటూ ఒక క్వార్టర్ కు 30 రూపాయలు ఫుల్ బాటిల్ కు 120 రూపాయలు ఎక్కువ అమ్ముతూ ప్రజలను ఇబ్బంది చేస్తూ విచ్చలవిడిగా మధ్య అమ్మకానికి పాల్పడుతున్నారు రోజు సాయంత్రం 10 గంటలకు తెరవాల్సిన షాపును 8 గంటల వరకు మూసి వేస్తున్నారు. కావున ఇట్టి విషయంపై టేకుమట్ల మండల సర్పంచులందరూ కలిసి టేకుమట్ల మండల ఫోరం అధ్యక్షతన అధ్యక్షతన కలెక్టర్ రాహుల్ శర్మ కు ఎక్సైజ్ ఆఫీసర్ కు అందజేసి అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో విచ్చలవిడిగా నడుస్తున్న మద్యం దందాను అరికట్టి మండలంలోని మద్యంపీయలకు న్యాయం చేయాలని మండలంలోని సర్పంచులు అందరు తెలిపారు.

ఆరోగ్య కేంద్రం సబ్‌సెంటర్‌లో సౌకర్యాలు కల్పించాలి

పాలకుర్తి, నవంబర్ 02 (జనంసాక్షి) పాలకుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్‌సెంటర్‌లో అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్డి నిర్మాణంతో పాటు. అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతి చేపట్టి రోగులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, బీజేపీ జనగాం జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజ్ డిమాండ్ చేశారు. సోమవారం సబ్‌సెంటర్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించిన వారు, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులు, గర్భిణులు, బాలింతలు, మహిళలు సిబ్బందికి పేర్కొన్నారు. అయితే సంబంధిత టాయిలెట్ నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.